RNI NO. TELTEL/2022/83470 ●manasakshi.in

# మనసాక్షి మీకోసం

తెలుగు దినపత్రిక ఎడిటర్: మల్లె నాగిరెడ్డి

నల్గొండ హైదరాబాద్ సంపుటి : 4. సంచిక :240 ఆదివారం 17 మే 2026 పేజీలు 8 వెల: రూ.1.00 epaper.manasakshi.in

## మనవడి కోసం తాత ప్రాణత్యాగం

మిర్యాలగూడ, మే 16, మన సాక్షి,

నల్గొండ జిల్లాలో హృదయ విదారక ఘటన చోటుచేసుకుంది. నాలుగేళ్ల మనవడిని కాపాడేందుకు శతవిధాల ప్రయత్నించిన తాత ఊపిరి వదిలాడు. ఈ ఘటన నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలం ఉట్లపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం.. ఉట్లపల్లి గ్రామ శివారులో వ్యవసాయ పొలం వద్ద ప్రమాదవశాత్తు బోరు గుంతలో నాలుగేళ్ల బాలుడు పడిపోయాడు. బాలుడిని కాపాడేందుకు తాత వెంకన్న (53) ( ఉప సర్పంచ్ ) ఎలాంటి ఆలోచన చేయకుండా తన మనవడు తనకు కావాలని బోరు గుంతలోకి దిగాడు. మనవడిని కాపాడబోయి తాత బోరు గుంతలో ఇరుక్కున్నాడు. రూరల్ పోలీసులు వెంటనే స్పందించి రెస్క్యూ ఆపరేషన్ నిర్వహించారు. బోరు గుంతలోంచి తాత, మనవడిని బయటకు తీయగా తీవ్ర అస్వస్థతకు గురైన వెంకన్నను ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. తన మనవడి కోసం ప్రాణాలు వదిలిన తాత మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.





## జైలుకు బండి భగీరథ్

**14 రోజుల రిమాండు..**

**చర్లపల్లికి తరలింపు అంతకుముందు**

**హైడ్రామామధ్య అదుపులోకి తీసుకున్నట్లు పోలీసుల వెల్లడి**

**తానే అప్పగించానంటూ కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రకటన**

**పోలీసులకు లొంగిపోయిన భగీరథ**

**లాయర్ల సమక్షంలో అప్పగించానన్న బండి**

**నార్సింగ్ వద్ద అదుపులోకి తీసుకున్నట్లు పోలీసుల వెల్లడి**

> న్యాయ వ్యవస్థపై సంపూర్ణమైన నమ్మకం ఉంది. సోమవారం నాడు కోర్టు ఉత్తర్వులు వెలువడే అవకాశం ఉన్నప్పటికీ.. న్యాయ వ్యవస్థపై ఉన్న గౌరవంతో ఇంకా ఆలస్యం కావొద్దని విచారణకు అప్పగించా' అని తెలిపారు. ”

హైదరాబాద్,మే16(ఆర్ఎన్ఎ): పోక్సో కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న బండి సాయి భగీరథ్ ఎట్టకేలకు పోలీసుల ఎదుట లొంగిపోయారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ తన కుమారుడు భగీరథ్‌ను అడ్వకేట్ల సమక్షంలో పోలీసులకు అప్పగించారు. చట్టం మీద గౌరవంతోనే భగీరథ్‌ను పోలీసులకు అప్పగించినట్లు ఆయన తెలిపారు. చట్టం ముందు అందరూ సమానమే.. చట్టానికి అందరూ లోబడి ఉండాల్సిందే అని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ..'నా కుమారుడు భగీరథ్‌పై పోక్సో కేసు ఆరోపణలు వచ్చాయి. చట్టాలపై ఉన్న గౌరవంతో అడ్వకేట్ల ద్వారా పోలీసుల విచారణకు అప్పగించాను. నేను ఇంతకు ముందే చెప్పా.. చట్టం ముందు నా బిడ్డ అయినా, సామాన్యుడైనా సమానమే. అందరం చట్టాలకి లోబడి ఉండాల్సిందే. మా అబ్బాయి ఏ తప్పు చేయలేదని పదేపదే చెబుతున్నాడు. వాస్తవానికి ఫిర్యాదు రాగానే స్టేషన్‌లో అప్పగిద్దామని అనుకున్నా. లాయర్లను సంప్రదించి మా వద్ద ఉన్న ఆధారాలను నా కుమారుడు వారి ముందుంచాడు. వాటిని చూసి కేసు కొట్టేస్తారని.. బెయిల్ తప్పకుండా వస్తుందని లాయర్లు చెప్పారు. అందుకే కొంత జాప్యం జరిగింది. ఈరోజు కూడా బెయిల్ వస్తుందనే లాయర్లు చెబుతున్నారు. అయితే ఇంకా జాప్యం చేయడం సరికాదని అనుకున్నా.

ఆ ఉద్దేశంతో మా అబ్బాయిని తీసుకొచ్చి లాయర్ల ద్వారా విచారణ కోసం అప్పగించాను. న్యాయ వ్యవస్థపై సంపూర్ణమైన నమ్మకం ఉంది. సోమవారం నాడు కోర్టు ఉత్తర్వులు వెలువడే అవకాశం ఉన్నప్పటికీ.. న్యాయ వ్యవస్థపై ఉన్న గౌరవంతో ఇంకా ఆలస్యం కావొద్దని విచారణకు అప్పగించా' అని తెలిపారు. అయితే పోలీసుల కథనం మరోలా ఉంది.

# శంషాబాద్ చుట్టూ మెగా ట్రాన్స్‌పోర్ట్ హబ్!

**విమానాశ్రయానికి హైస్పీడ్ రైలు, మెట్రో, ఇంటర్నేషనల్ బస్ టెర్మినల్ అనుసంధానం రాష్ట్ర ప్రభుత్వం భారీ ప్రణాళికలు ముంబయి-పుణె-హైదరాబాద్ హైస్పీడ్ రైలు కారిడార్ కోకాపేట నుంచి శంషాబాద్ వరకు పొడిగింపు!**

**తెలంగాణకు గేట్‌వేగా?**

ఇప్పటివరకు శంషాబాద్ అంటే అంతర్జాతీయ విమానాశ్రయం మాత్రమే. ఇకపై అది తెలంగాణ రవాణా వ్యవస్థకు కేంద్ర బిందువుగా మారే సూచనలు కనిపిస్తున్నాయి. విమానం, మెట్రో, హైస్పీడ్ రైలు, అంతర్జాతీయ స్థాయి బస్ టెర్మినల్ అన్ని ఒకేచోట అన్న తరహాలో దేశంలోనే అతిపెద్ద సమగ్ర రవాణా కేంద్రంగా శంషాబాద్‌ను అభివృద్ధి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనల్ని, ప్రాజెక్టుల ప్రణాళికల్ని రవాణా, రోడ్లు భవనాలశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్‌రాజ్ సంబంధిత శాఖలు, సంస్థల దృష్టికి ఇటీవల తీసుకువెళ్లారు. ఈ క్రమంలో తాజాగా సచివాలయంలో సీఎస్ కార్యాలయంలో వివిధ శాఖలు, సంస్థల మధ్య సమన్వయం కోసం కీలక సమావేశం జరిగింది.



హైదరాబాద్: ముగ్గురు మిత్రులు విదేశాల నుంచి హైదరాబాద్‌కు వచ్చారు. శంషాబాద్ విమానాశ్రయంలో దిగి బయటికి వచ్చాక వారెవరికీ క్యాబ్ అవసరం రాలేదు. ఒకరు అక్కడే ఉన్న మెట్రో స్టేషన్‌కు చేరుకుని నాగోల్ వెళ్లిపోగా మరొకరు సమీపంలోని హైస్పీడ్ రైల్వే స్టేషన్‌కు వెళ్లి రైలు ఎక్కి కేవలం గంటన్నరలోనే విజయవాడకి చేరుకున్నారు. ఇంకొకరు కేవలం రెండు, మూడు కి.మీ. దూరంలో అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించిన బస్ టెర్మినల్ నుంచి కరీంనగర్ వెళ్లారు. అభివృద్ధి చెందిన దేశాల్లో కనిపించే ఈ తరహా రవాణా సౌకర్యాలు తెలంగాణ రాజధానిలోనూ సాకారం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఇందుకోసం శంషాబాద్ విమానాశ్రయ పరిసరాలను మెగా ట్రాన్స్‌పోర్ట్ హబ్‌గా రూపొందించేందుకు కార్యాచరణకు శ్రీకారం చుట్టింది. అన్నిరకాల రవాణా వ్యవస్థలు ఒకే దగ్గర ఉండేందుకు వీలుగా రోడ్లుభవనాలు, రవాణా, మున్సిపల్, పరిశ్రమలు, రెవెన్యూ వంటి శాఖలు.. హైస్పీడ్ రైల్ కారిడార్, జీఎంఆర్ ఎయిర్‌పోర్టు, మెట్రో రైలు, హెచ్ఎండీఏ, ఆర్టీసీ వంటి సంస్థల మధ్య సమన్వయ సమావేశాలు నిర్వహిస్తోంది. ముంబయి-పుణె-హైదరాబాద్ హైస్పీడ్ రైలు కారిడార్ తొలుత నిర్ణయించిన మేరకు కోకాపేట వరకే ఉండగా శంషాబాద్ వరకు విస్తరించాలని నేషనల్ హైస్పీడ్ రైల్ కార్పొరేషన్ లిమిటెడ్(ఎన్‌హెచ్ఎస్ఆర్‌సీఎల్)ను కోరింది.

### 150 ఎకరాల్లో బస్‌స్టేషన్

రాష్ట్రంలో వివిధ ప్రాంతాలు, పొరుగు రాష్ట్రాలకు రాకపోకలు సాగించే వారితోపాటు విమాన ప్రయాణికులకూ బస్సుల కనెక్టివిటీ ఉండేలా శంషాబాద్ సమీపంలోని బహదూర్‌గూడలో సుమారు 150 ఎకరాల్లో అంతర్జాతీయ ప్రమాణాలతో భారీ బస్ టెర్మినల్ నిర్మించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఇటీవల ఆదేశించారు. తెలంగాణ జిల్లాలన్నింటికీ నేరుగా అనుసంధానం కలిగేలా ఈ బస్‌స్టేషన్ ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు.

### నాగోల్ నుంచి మెట్రో

హైదరాబాద్ మెట్రో రెండో దశలో ప్రతిపాదించిన నాలుగు కీలక మార్గాల్లో నాగోల్-శంషాబాద్ కారిడార్ ఒకటి. ఈ మార్గం అమల్లోకి వస్తే విమానం దిగిన ప్రయాణికులు నేరుగా మెట్రోలో హైదరాబాద్‌లోని వివిధ ప్రాంతాలకు చేరుకోవచ్చు. ఇప్పటి వరకు ఎయిర్‌పోర్ట్‌కు మెట్రో ప్రత్యక్ష కనెక్టివిటీ లేకపోవడం వల్ల నగరం నుంచి క్యాబ్‌ల్లో చేరుకోవాల్సి వస్తోంది. కొత్త కారిడార్ నిర్మాణంతో భారీ ఛార్జీలు, ట్రాఫిక్ జామ్ వంటి సమస్యలు తీరుతాయి. శంషాబాద్‌లోనే హైదరాబాద్ మెట్రో రైలు సంస్థ భారీ మెట్రో డిపో ప్రణాళికలు సైతం రూపొందించింది.

### దేశంలోనే తొలి 'ఎయిర్-రైల్-రోడ్' హబ్?

ప్రస్తుతం దేశంలోని కొన్ని నగరాల్లో ఎయిర్‌పోర్ట్‌కు మెట్రో కనెక్టివిటీ ఉంది. మరికొన్ని చోట్ల బస్ టెర్మినల్ సమీపంలో ఉంది. కానీ ఇప్పటి వరకు విమానాశ్రయానికి మెట్రో, హైస్పీడ్ రైలు, భారీ ఇంటర్‌సిటీ బస్ టెర్మినల్..

ఇలా అన్ని రవాణా వ్యవస్థలు ఒకేజోన్‌లో ఉన్న ప్రాజెక్టు ఇప్పటివరకు దాదాపు లేదు.



## పెట్రో ధరల పెంపు.. ప్రజల నెత్తిన పిడుగు

**ఈ నిర్ణయంతో అనేక రంగాలపై వ్యతిరేక ప్రభావం**

**ధరల పెంపు దారుణం అంటూ ఎక్స్‌లో సిఎం రేవంత్ పోస్ట్**

2లో..

## మన సంస్కృతీసంప్రదాయాలు చిరస్మరణీయమని కితాబు

**నెదర్లాండ్స్ పర్యటనలో ప్రధాని మోడీ**

**మోడీకి ప్రవాసభారతీయులు ఘన స్వాగతం**

**సెమీ కండక్టర్ల విషయలంఓ భారత్ దూసుకెళ్తోందని వెల్లడి**

**యూనికార్న్ సంస్థలు వందకు చేరాయని ప్రకటన**

ప్రవాస భారతీయులతో కరచాలనం, మాటామంతీ నిర్వహించారు. నెదర్లాండ్స్ నాయకత్వంతో ఎప్పుడు మాట్లాడినా ప్రవాస భారతీయులను ఎంతో ప్రశంసించేవారని ప్రధాని గుర్తు చేసుకున్నారు. హేగ్ నగరం భారతీయ స్నేహానికి సజీవ చిహ్నంగా మారిందన్నారు. కాలం మారినా.. భారతీయ సంస్కృతి మారలేదని కొనియాడారు.

2లో..





## ఏపీ ఐసెట్-2026 ఫలితాల విడుదల

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో నిర్వహించిన ఏపీ ఐసెట్-2026 ఫలితాలను మంత్రి నారా లోకేష్ విడుదల చేశారు. ఈ సందర్భంగా పరీక్షలో మొత్తం 91.41 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు వెల్లడించారు. ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన ఈ పరీక్షకు రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది విద్యార్థులు హాజరయ్యారు. ఫలితాలను అధికారిక వెబ్‌సైట్ లో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. విద్యార్థులు తమ హాల్‌టికెట్ నంబర్ ద్వారా ఫలితాలను చెక్ చేసుకోవచ్చని సూచించారు.



2లో..

## బండి భగీరథ్‌పై లుకౌట్ నోటీసులు

**బండి సంజయ్ నివాసాల్లో సోదాలు**

**ఐదు బృందాలు ముమ్మర గాలింపు**



2లో..

**పదిగ్రాములపై రూ.980ల మేర తగ్గిన ధర**

**రూపాయి మారకం కనిష్టానికి చేరిక**

## బంగారం ధరల్లో పతనం



2లో..

## నిజామాబాద్ జిల్లాల్లో 44 డిగ్రీల ఉష్ణోగ్రతలు

## కాకినాడ జిల్లాలో ఘోర ప్రమాదం




2లో..

**రోడ్డు దాటుతున్న కూలీలపై దూసుకెళ్లిన టిప్పర్**

**ప్రమాదంలో నలుగురు మహిళా కూలీల దుర్మరణం**

**ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన డిప్యూటి సిఎం**

## బండి భగీరథ్‌పై లుకౌట్ నోటీసులు

హైదరాబాద్: బండి భగీరథ్ పై పేట్ బషీరాబాద్ పోలీసులు లుక్ ఔట్ నోటీసులు జారీ చేశారు. హైదరాబాద్‌లోని బండి సంజయ్ నివాసంలో తనిఖీలు చేపట్టిన సైబరాబాద్ పోలీసులు.. ఢిల్లీ, కరీంనగర్, హైదరాబాద్‌లో పోలీస్ బృందాలుగా గాలింపు కొనసాగిస్తున్నారు. అతని కోసం 5 బృందాలు గాలిస్తున్నాయని తెలిపిన పోలీసులు వెల్లడించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ కేసులో పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది. పోక్సో కేసులో భగీరథ్‌కు మధ్యంతర బెయిల్ ఇచ్చేందుకు తెలంగాణ హైకోర్టు నిరాకరించింది. దీంతో భగీరథ్‌ను పోలీసులు అరెస్ట్ చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. బాలిక స్టేట్‌మెంట్ ఇప్పటికే పోలీసులు రికార్డు చేశారు. హైకోర్టు ఆదేశాల మేరకు మేజిస్ట్రేట్ ఎదుట బాధితురాలి స్టేట్‌మెంట్‌ను మరోసారి రికార్డు చేయాలని నిర్ణయించారు. ప్రస్తుతం భగీరథ్ పరారీలో ఉన్నట్టు
పోలీసులు తెలిపారు. భగీరథ్‌పై పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో మే 8న పోక్సో చట్టం కింద కేసు నమోదైంది. బాలిక ఫిర్యాదు మేరకు నమోదైన ఈ కేసులో లైంగిక వేధింపుల ఆరోపణలు ఉన్నాయి. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసి దర్యాప్తు వేగవంతం చేశారు. ఈ కేసులో విచారణ నిమిత్తం రావాల్సిందిగా భగీరథ్‌కు పోలీసులు నోటీసులు జారీ చేశారు. అయితే పోలీసుల విచారణకు భగీరథ్ గైర్హాజరయ్యారు. అతని ఫోన్ స్విచ్ ఆఫ్‌లో ఉందని, పరారీలో ఉన్నట్టు పోలీసులు తెలిపారు. భగీరథ్ కోసం పోలీసులు విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టారు.?

## ప్లాస్టిక్ వాడకంతో అనర్థాలు

మచిలీపట్నం: ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కంకణం కట్టుకున్నారని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. శనివారం మచిలీపట్నం రైతు బజార్ ప్రాంగణంలో జరిగిన స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని పక్కా ప్రణాళికతో నిర్వహించాలన్నారు. గ్రామ వార్డు, సచివాలయాల వారీగా ప్రతినెల మూడో శనివారం ఈ కార్యక్రమం తప్పనిసరిగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ప్లాస్టిక్ వాడకం వల్ల జరిగే అనర్థాలను, ప్రజలకు జరిగే నష్టాలను వివరించాలని.. దీనిపై సమగ్ర అవగాహనతో ముందుకు వెళ్లాలని అధికారులకు మంత్రి కొల్లు రవీంద్ర సూచించారు. రాష్ట్రంలో ఆర్టీసీ బస్సుల ప్రైవేటీకరణ ప్రస్తుత
పరిస్థితుల్లో తప్పనిసరి అని ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు అన్నారు. ప్రభుత్వం ఎలక్ట్రిక్ బస్సుల కొనుగోలుకు సబ్సిడీ ఇస్తున్నప్పటికీ.. ఒక్కో బస్సు ధర సుమారు రూ.1.60 కోట్ల నుంచి రూ. 1.70 కోట్ల వరకు ఉందన్నారు. ?ఇంత పెద్ద మొత్తంలో నిధులు వెచ్చించి బస్సులను కొనుగోలు చేయడం ప్రస్తుతానికి ఆర్టీసీకి, ప్రభుత్వానికి సాధ్యం కాని పనిగా చెప్పుకొచ్చారు. దీనికి బదులుగా బస్సులను ప్రైవేట్ ఆపరేటర్లకు అప్పగిస్తే.. వారే పెట్టుబడులు పెట్టి బస్సులను నడుపుతారన్నారు. దీనివల్ల ఆర్టీసీపై అదనపు ఆర్థిక భారం తగ్గుతుందని తెలిపారు. ఢాష్ట్రంలో సుమారు 10 వేల బస్సులు నడుస్తున్నాయని ఆర్టీసీ చైర్మన్ తెలిపారు. వాటన్నింటి స్థానంలో ఎలక్ట్రిక్ బస్సులను తీసుకురావాలంటే దాదాపు రూ.15 వేల కోట్లు అవసరమని చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడం వల్ల ఆర్టీసీపై ఇప్పటికే ఆర్థిక భారం పెరిగిందన్నారు. ప్రయాణికులకు ఛార్జీలు పెంచే ఆలోచన ఏదీ లేదని స్పష్టం చేశారు. డీజిల్ బస్సులతో పోలిస్తే ఎలక్ట్రిక్ బస్సుల నిర్వహణ ఖర్చు చాలా తక్కువన్నారు. ఎలక్ట్రిక్ బస్సుల వల్ల పర్యావరణ కాలుష్యం తగ్గడమే కాకుండా, నిర్వహణ వ్యయం తగ్గి.. ప్రయాణికులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించే అవకాశం ఉంటుందని అన్నారు. రాబోయే రెండు నెలల్లో ఈ ఎలక్ట్రికల్ బస్సులు అందుబాటులోకి వస్తాయని కొనకళ్ల నారాయణ పేర్కొన్నారు.

## కాకినాడ జిల్లాలో ఘోర ప్రమాదం



కాకినాడ: జిల్లాలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. కోవూరు బ్రిడ్జి వద్ద శనివారం జరిగిన ఒక ఘోర రోడ్డు ప్రమాదంలో నలుగురు ఉపాధి హామీ కూలీలు అక్కడికక్కడే మృతి చెందారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. రోడ్డు దాటుతున్న కూలీలను.. టిప్పర్ లారీ బలంగా ఢీకొట్టడంతో ఈ ప్రమాదం సంభవించింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉపాధి హామీ పనుల నిమిత్తం కూలీలు రోడ్డు దాటుతున్నారు. అదే సమయంలో వేగంగా దూసుకొచ్చిన ఓ టిప్పర్ లారీ వారిపైకి దూసుకెళ్లింది. లారీ వేగాన్ని నియంత్రించలేకపోవడంతోనే ఈ ఘోర ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. చనిపోయిన కూలీలు.. సత్యవతి, కృష్ణమ్మ, చిట్టెమ్మ, అన్నవరంగా గుర్తించారు. వీరంతా స్థానిక చీడిగ ప్రాంతానికి చెందినవారని పోలీసులు తెలిపారు. క్షతగాత్రులను అత్యవసర చికిత్స నిమిత్తం కాకినాడ ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి (ఉఉఉ)కి తరలించారు. వీరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటనతో మృతుల గ్రామాల్లో విషాద ఛాయలు అలముకున్నాయి. రోడ్డు ప్రమాదంపై రాష్ట్ర మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి, జిల్లా ఇంచార్జి మంత్రి పొంగూరు నారాయణ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పొట్టకూటి కోసం పనులకు వెళ్తున్న నలుగురు మహిళా కూలీలు ఈ ప్రమాదంలో అక్కడికక్కడే మృతి చెందడం అత్యంత బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మృతుల కుటుంబ సభ్యులకు మంత్రి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ప్రమాద ఘటనపై సమాచారం అందిన వెంటనే మంత్రి నారాయణ స్థానిక అధికారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారికి ఎలాంటి లోటు రాకుండా, తక్షణమే మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా యంత్రాంగాన్ని, వైద్య అధికారులను ఆయన ఆదేశించారు. ప్రభుత్వం వారికి అన్ని విధాలా అండగా ఉంటుందని మంత్రి నారాయణ భరోసా ఇచ్చారు. ఘోర రోడ్డు ప్రమాదంపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో నలుగురు మహిళా ఉపాధి హామీ శ్రామికులు మృతి
చెందడం బాధాకరమని అన్నారు. చీడిగ గ్రామానికి చెందిన ఆరుగురు మహిళా శ్రామికులు రోడ్డు దాటుతుండగా టిప్పర్ ఢీ కొట్టడంతో ఈ ప్రమాదం జరిగినట్టు అధికారులు చెప్పారని డిప్యూటీ సీఎం తెలిపారు. పని ప్రదేశంలో ఇలాంటి విషాదకర ఘటన జరగడం తీవ్రంగా కలచివేసిందని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. మృతి చెందిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కాకినాడ జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించినట్లు వెల్లడించారు. బాధితులు పూర్తిగా కోలుకునే వరకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తుందని చెప్పారు. మృతి చెందిన శ్రామికుల కుటుంబాలకు కూటమి ప్రభుత్వం పెంచిన పరిహారం రూ.4 లక్షలను త్వరితగతిన అందజేస్తామని తెలిపారు. లాగే రాష్ట్ర ప్రభుత్వం తరపున రూ.2 లక్షల సహాయంతో పాటు పీఎం సురక్ష యోజన, పీఎం జీవన్ జ్యోతి యోజన కింద లభించే బీమా మొత్తాన్ని కూడా అందిస్తామని పేర్కొన్నారు. ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా రహదారుల పక్కన జరుగుతున్న ఉపాధి పనుల వద్ద భద్రతా చర్యలు కట్టుదిట్టం చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా జాతీయ రహదారులు, బైపాస్ రోడ్లు, ట్రాఫిక్ అధికంగా ఉండే ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి వాహనాల వేగ నియంత్రణకు చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సూచించారు.

## మన సంస్కృతీసంప్రదాయాలు చిరస్మరణీయమని కితాబు



న్యూఢిల్లీ: సెమీకండక్టర్ల విషయంలో భారత్ కీలక ముందడుగు వేసిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. భారతదేశం అభివృద్ధిలో దూసుకెళ్తోందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. డిజిటల్ చెల్లింపుల్లో ప్రపంచంలోనే భారత్ అగ్రస్థానంలో ఉందని చెప్పారు. దేశంలో ప్రస్తుతం నెలకు 20 బిలియన్ డాలర్ల డిజిటల్ ట్రాన్సాక్షన్లు జరుగుతున్నాయని తెలిపారు. భారత్‌లో ఒకప్పుడు కేవలం 4 యూనికార్న్ సంస్థలే ఉండేవని.. ప్రస్తుతం అవి 100కు చేరాయన్నారు. సెమీకండక్టర్ల అంశంలోనూ భారత్ ముందడుగు వేసిందని.. ఆ దిశగా పనులు కూడా జరుగుతున్నాయని పేర్కొన్నారు. నెదర్లాండ్స్ పర్యటనలో ఉన్న ప్రధాని నరేంద్ర మోదీ.. ది హేగ్ నగరంలో ప్రవాస భారతీయులను కలిశారు. వారితో మాటామంతీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఆర్ఐలపై ప్రశంసలు కురిపించారు. లక్ష్యాలను అధిగమించి వారు పని చేస్తున్నారని కొనియాడారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రధానికి ఘనస్వాగతం లభించింది. ప్రవాస భారతీయులతో కరచాలనం, మాటామంతీ నిర్వహించారు. నెదర్లాండ్స్ నాయకత్వంతో ఎప్పుడు మాట్లాడినా ప్రవాస భారతీయులను ఎంతో ప్రశంసించేవారని ప్రధాని గుర్తు చేసుకున్నారు. హేగ్ నగరం భారతీయ స్నేహానికి సజీవ చిహ్నంగా మారిందన్నారు. కాలం మారినా.. భారతీయ సంస్కృతి మారలేదని కొనియాడారు. ఈ సందర్భంగా ఈయూ దేశాలనుద్దేశించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. డిజిటల్ చెల్లింపుల్లో భారత్ అగ్రస్థానంలో ఉంది. నెలకు 20 బిలియన్ డాలర్ల విలువైన డిజిటల్ చెల్లింపులు జరుగుతున్నాయి. భారత్‌లో ఒకప్పుడు కేవలం 4 యూనికార్న్ సంస్థలే ఉండేవి. ఇప్పుడు 100కిపైగా ఉన్నాయి. భారత్‌లో సెమీ కండక్టర్ ప్లాంట్ల పనులు జరుగుతున్నాయి. మేడిన్ ఇండియా చిప్‌లు తయారవుతున్నాయి. ఏఐ సమ్మిట్, జీ20 సమావేశాలను విజయవంతంగా నిర్వహించగలిగాం. భారత్‌లో 90 కోట్ల మంది ఓటర్లుగా నమోదయ్యారు. 2024 లోక్ సభ ఎన్నికల్లో 64 కోట్ల మంది ఓటు వేశారు. ఈయూ దేశాల జనాభా మొత్తం కలిపినా 64 కోట్ల మంది కూడా లేరని మోదీ తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మాట్లాడుతూ.. 'ఇంతటి ప్రేమ, ఉత్సాహాన్ని చూసి నెదర్లాండ్స్‌లో ఉన్నానన్న సంగతి ఒక్క క్షణం మర్చిపోయాను. భారతదేశంలోనే ఓ ఉత్సవానికి హాజరైనట్లు అనిపించింది. భారత స్నేహానికి ది హేగ్ సజీవ చిహ్నంగా మారిందని అనిపిస్తోంది. నేను నెదర్లాండ్స్ నాయకత్వంతో మాట్లాడిన ప్రతిసారీ వారు ప్రవాస భారతీయులను ప్రశంసిస్తూనే ఉంటారు.
నెదర్లాండ్స్ సమాజానికి, ఆర్థిక వ్యవస్థకు మీరు చేసిన సేవకు ప్రతి భారతీయుడు గర్వపడుతున్నాడు. మీ పూర్వీకులు ఇక్కడికి వచ్చినప్పుడు ఎన్నో విషయాలను వదిలేశారు. కానీ కొన్ని విషయాలు ఎల్లప్పుడూ వారితోనే ఉండిపోయాయి. భారతదేశ మట్టి పరిమళం, పండుగల జ్ఞాపకాలు, భక్తి గీతాల రాగాలు, పూర్వీకులు అందించిన విలువలు వారితోనే ఉన్నాయి. కాలక్రమేణా ఎన్నో సంస్కృతులు కనుమరుగయ్యా యనే వాస్తవానికి మానవ చరిత్రే సాక్ష్యం. కానీ భారతదేశ విభిన్న సంస్కృతి ఇప్పటికీ మన ప్రజల హృదయాల్లో బలంగా ఉంది. తరాలు మారాయి, దేశాలు మారాయి, పరిసరాలు మారాయి, కానీ కుటుంబ విలువలు, మనం ఒక సమూహానికి చెందినవారమనే భావన ఎన్నడూ మారలేదు. సరిగ్గా 12 ఏళ్ల క్రితం ఇదే రోజున, 2014 మే 16న లోక్‌సభ ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. దశాబ్దాల తర్వాత భారతదేశంలో సంపూర్ణ మెజారిటీతో స్థిరమైన ప్రభుత్వం ఏర్పడింది. అప్పటి నుంచి కోట్లాది మంది భారతీయుల నమ్మకం నన్ను ఆగనివ్వదు, అలసిపోనివ్వదు' అని చెప్పుకొచ్చారు.

# పేరికం లేని సమాజామే లక్ష్యం




శ్రీకాకుళం: పేదరికం లేని సమాజం చూడాలనేదే తన కోరిక అని సీఎం చంద్రబాబు అన్నారు. సమాజం మారితే స్వచ్ఛాంధ్ర సాకారమవుతుందని చెప్పారు. శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట పర్యటనలో ఉన్న సీఎం చంద్రబాబు.. స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తలసరి ఆదాయం పెంచాలనేది తన ప్రధాన లక్ష్యమన్నారు. సంపద సృష్టించి పేదవాళ్లకు పంచాలి. ఆర్థిక అసమానతలు తగ్గించాలి. ప్రభుత్వానికి మంచిపేరు వచ్చిందంటే అది అధికారుల వల్లే వస్తుంది. స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్రతో స్వచ్ఛత వైపు అడుగులు వేస్తున్నాం. స్వచ్ఛమైన ఆలోచనలు చేయాలి. అదే మనకు మంచి చేస్తుంది. అలవాట్లు మారాలి.. తద్వారా సమాజం మారుతుంది. గత 16 నెలలుగా స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర నిర్వహిస్తున్నాం. వ్యర్థాల నుంచి కరెంట్ ఉత్పత్తి చేస్తున్నాం. ఒకప్పుడు నా పాదయాత్రల సమయంలో చెత్తే ఎక్కువ కనిపించేది. చెత్త నుంచి సంపద సృష్టించడానికి పార్కులు ఏర్పాటు చేశాం. సింగిల్ యూజ్ ఎ÷-లాస్టిక్‌ను నిషేధించాలి. గత 23 నెలల్లో రాష్ట్రానికి రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. రాష్ట్ర ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలతో మన పిల్లలకు 24 లక్షల ఉద్యోగాలు వస్తాయి. విశాఖకు గూగుల్ తీసుకొచ్చాం. పరిశ్రమలతో ఉత్తరాంధ్రకే వలసలు రావాలని చంద్రబాబు అన్నారు. ఒకప్పుడు కుటుంబ నియంత్రణ పాటించాలని చెప్పాం. పిల్లలే సంపద అని ఇవాళ చెబుతున్నా. మూడో బిడ్డ పుట్టిన వెంటనే రూ.30 వేలు ఇస్తాం. నాలుగో బిడ్డ పుడితే.. రూ.40 వేలు ఇస్తాం. పిల్లలు భారమనుకోకూడదు.. వాళ్లే సంపద అని గుర్తించాలి. తల్లికి వందనం కింద రూ.15 వేలు అందిస్తున్నాం. భగవంతుడు కరుణిస్తే.. ఈ మొత్తాన్ని పెంచుతాం అని అన్నారు. గత ఐదేళ్లు గొడ్డలి పార్టీ చేసిన అరాచకం చూశాం. ప్రజల ఆస్తులన్నీ మార్చేసి గందరగోళం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల భూముల జోలికి ఎవరూ రాకుండా చర్యలు చేపట్టాం. భూ తగాదాలు లేకుండా చేసే బాధ్యత కూటమి ప్రభుత్వానిది.

## ఐసిసి టెర్రరిస్ట్ అబూ బిలాల్ అల్ మినుకీ హతం



వాషింగ్టన్: ఉగ్రసంస్థ ఐసిస్‌కు చెందిన మరో మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్టును మట్టుపెట్టామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా ప్రకటించారు. నైజీరియా దళాలతో కలిసి అమెరికా దళాలు ఐసిస్ టెర్రరిస్టు అబూ బిలాల్ అల్ మినుకీని అంతం చేశాయని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఐసిస్ కార్యకలాపాలను పర్యవేక్షించే అతడు సంస్థలో నెం.2 నాయకుడిగా ఉండేవాడని ట్రంప్ చెప్పారు.
ఆఫ్రికాలో దాక్కుంటే తనను ఎవరు ఏమీ చేయలేరని అతడు భావించాడని అన్నారు. కానీ అతడి సమాచారం తమకు నిత్యం అందుతూనే ఉందన్న విషయాన్ని మాత్రం పసిగట్టలేకపోయాడని ఎద్దేవా చేశారు. ఆఫ్రికా ప్రజలకు అతడి పీడ విరగడయ్యిందని కూడా ట్రంప్ వ్యాఖ్యానించారు. అతడి ఉగ్రనీడ తొలగిపోయిందని చెప్పారు. అబూ బిలాల్ అంతంతో ఐసిస్ గ్లోబల్ కార్యకలాపాలకు కూడా పెద్ద దెబ్బతగిలిందని చెప్పారు. ఈ మిషన్‌లో అమెరికా దళాలకు సహకరించిన నైజీరియా ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. అమెరికా, నైజీరియా సంయుక్తంగా ఈ ఆపరేషన్ నిర్వహించాయి. అతడి మృతితో ప్రపంచవ్యాప్తంగా ఐసిస్ కార్యకలాపాలు మరింత బలహీనమవుతాయని ట్రూత్‌లో ట్రంప్ పోస్టు పెట్టారు. నా ఆదేశాల మేరకు అమెరికా బలగాలు, నైజీరియా భద్రతా బలగాలు ఐసిస్ అగ్ర కమాండర్ అబు-బిలాల్ అల్-మినూకిని మట్టుబెట్టాయి. ఐసిస్‌లో రెండో అత్యున్నత హోదాలో ఉన్న మినూకి ఆఫ్రికాలో దాక్కోగలనని భావించాడు. కానీ మా గూఢచార వర్గాలు అక్కడా ఉన్నాయనే విషయం తెలుసుకోలేక పోయాడు. ఇక అతడు ఆఫ్రికా ప్రజలను భయభ్రాంతులకు గురిచేయలేడు. అమెరికన్లు లక్ష్యంగా ఆపరేషన్లకు ప్లాన్ చేయడంలో సహకరించలేడు. అమెరికాతో కలిసి పనిచేసిన నైజీరియా ప్రభుత్వానికి థాంక్స్' అని ట్రంప్ రాసుకొచ్చారు. నైజీరియాలో జన్మించిన మినూకి ఇస్లామిక్ స్టేట్ వెస్ట్ ఆఫ్రికా ప్రావిన్స్ సీనియర్ కమాండర్. ఇస్లామిక్ స్టేట్ తరపున టెర్రర్ సెల్స్‌కు సూచనలు ఇవ్వడం, అంతర్జాతీయ నిధులను దారి మళ్లించడం వంటి కార్యకలాపాల్లో పాల్గొనేవాడు. ఆ ఆరోపణలతో 2023లో అమెరికా అతడిని ఉగ్రవాదిగా గుర్తించింది.

# ఆర్థిక కార్యాచరణ అత్యవసరం !

నాలుగు రాష్ట్రాలఅసెంబ్లీ ఎన్నికలు ముగిశాక బిజెపిలో కనిపించినంత ఆనందం మిగతా పార్టీల్లో కనిపించలేదు. కేరళలో అధికారం దక్కించుకున్నా కూడా కాంగ్రెస్ లో అంతటి ఆనందం కనిపించలేదు. బెంగాల్ దక్కడంతో బిజెపిలో ఎక్కడలేని ఆనందం, ఉత్సాహం కనిపించింది. ఆ ఆనందాన్ని ప్రజలతో పంచుకునేందుకు బిజెపి సిద్దంగా లేదు. ఎందుకంటే పెట్రో,డీజిల్ ధరలు పెంచడం, ఆర్థిక వ్యవస్త రోజురోజుకూ కుదేలవ్వడంతో ప్రజల్లో ఒకింత నిరాసక్తి కనిపిస్తోంది. కొత్తగా రెండు రాష్ట్రాల్లో బీజేపీ అధికారంలోకి వచ్చింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ ఆనందంలో ఉండగానే దేశ ఆర్థిక వ్యవస్థ తీవ్ర కష్టనష్టాల నెదుర్కొంటున్న వాస్తవాన్ని గుర్తించారు. హైదరాబాద్ పర్యటనలో ఆయన చేసిన వ్యాఖ్యలు రానున్న ముప్పును ముందే గమనించి చేసిన హెచ్చరికగా గుర్తించాలి. ఈ క్రమంలో ఒక్క బంగారం దిగుమతులే కాకుండా దేశీయ వ్యవసాయ రంగాన్ని దెబ్బతీస్తున్న ఆహార దిగుమతులను కూడా నిలిపి వేయడం మంచిదని ప్రధాని ఎంత త్వరగా గుర్తిస్తే అంత మంచిది. ఆర్థిక వ్యవస్థ రానున్న రోజుల్లో మరింత బలహీనం కానుందన్న కఠోర సత్యాన్ని మోదీ ఒప్పుకున్నారు. ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు చేసిన తప్పులకు ప్రజలు త్యాగాలు చేయాలని ప్రధానమంత్రి పిలుపునిస్తున్నట్లుగా ఉంది. అందువల్ల రాజకీయ నాయకులకు సంబంధించి విప్లవాత్మక మార్పులు తీసుకుని వస్తే తప్ప సంక్షోభాన్ని గట్టెక్కలేమని ప్రధాని మోదీ గుర్తించడం లేదు. ఇరాన్‌పై అమెరికా,ఇజ్రాయెల్ సంయుక్త దాడులతో మొదలు పెట్టిన యుద్ధం ప్రారంభమై ఈ నెలాఖరుకు మూడు నెలలు పూర్తవుతాయి. ఫిబ్రవరి 28న మొదలైన ఈ యుద్ధం ఇప్పట్లో ముగుస్తుందనడానికి లేదు. ట్రంప్ రోజుకో మాట మాట్లాడుతున్నారు. ఆయన తీరు చూస్తుంటే యుద్ధం ఆగిపోయే సూచనలు కానరావడం లేదు. పశ్చిమాసియాలోని దేశాలన్నీ ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ఆ యుద్ధంలో పాల్గొంటూనే ఉన్నాయి. ఈ క్రమంలో చమురు సరఫరా నిలిచి పోయింది. హోర్ముజ్ జలసంధి వద్ద అమెరికా ,ఇరాన్‌లు పట్టుబిగించాయి. బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 107 డాలర్లుగా ఉన్నది; రూపాయి మారకం విలువ డాలర్‌కు రూ.96కు చేరువలో ఉన్నది. రూపాయి విలువ ఎన్నడూ ఇంతగా పతనం కాలేదు. నిత్యం దాని ధర
పతనం అవుతూనే ఉంది. దీనికి కారణం ఇబబడిముబ్బడిగా దిగుమతులే కారణమని చెప్పనక్కరలేదు. విదేశీ మారక నిల్వలు తగ్గిపోతున్నాయి. అధికారికంగా వినియోగ ధరల సూచీ ద్రవ్యోల్బణం 3.5శాతం కాగా ఆహార ద్రవ్యోల్బణం 4.33శాతంగా ఉంది. గృహావసరాల ఎల్‌పీజీ సిలిండర్ ధర రూ.913 కాగా కమర్షియల్ సిలిండర్ ధర రూ.3077 నుంచి రూ.3237 దాకా ఉంటోంది; డబ్ల్యూపీఐ ద్రవ్యోల్బణం 8.3శాతంగా ఉంది. ఇవన్నీ కూడా మన ఆర్థిక దౌర్బల్యాన్ని సూచిస్తున్నాయి. నేరుగా ఇవన్నీ ప్రజలపై తీవ్ర ప్రభావం చూపుతున్నవని గుర్తించాలి. దీనిని తట్టుకుని నిలబడేందుకు ధరలు పెంచడం మార్గం కాదు. ప్రజల్లో కొనుగోలు శక్తి పెరగడానికి చర్యలు తీసుకోవడం లేదు. దేశీయంగా ఆహార వస్తువులను ప్రజలకు నేరుగా, చౌకగా అందించే ప్రణాళికలు చేయడం లేదు. తెలుగు రాష్ట్రాలను తీసుకుంటే ఇక్కడ వరి, మిర్చి, శనగ,మక్కజొన్న తదితర పంటలు విపరీతంగా పండుతున్నాయి. ఇవి పండిస్తున్న రైతులకు గిట్టుబాటు ధరలు దక్కడం లేదు. అలాగే కొనుగోలుదారులకు సరసమైన ధరలకు వస్తువులు దక్కడం లేదు. ఈ వ్యత్యాసాన్ని ప్రభుత్వాలు గుర్తించడం లేదు. బంగారం దిగుమతులను నిలిపివేయడంతో పాటే ఇతర నిత్యవాసరాల దిగుమతులను కూడా నిలిపివేయాలి. దేశీయంగా పండుతునున్న పంటలకు పోటీగా వస్తున్న ఆహారా ధాన్యాల దగుమతులపై ఆంక్షలు విధించాలి.


## పెట్రో ధరల పెంపు..ప్రజల నెత్తిన పిడుగు

హైదరాబాద్: పెట్రో ధరల పెంపు వల్ల నిత్యావసరాల ధరలు పెరిగి సామాన్యుల పాలిట పిడుగుపాటు అవుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ ధరల పెంపుపై స్పందించారు. నరేంద్ర మోదీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం తాజాగా తీసుకున్న పెట్రోల్, డీజిల్ ధరల పెంపు నిర్ణయం ఏ మాత్రం సమర్థనీయం కాదని సోషల్ మీడియా ఎక్స్ వేదికగా అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం అనేక రంగాలపై వ్యతిరేక ప్రభావం చూపుతుందని తెలిపారు.మోదీ ప్రభుత్వ అసమర్థ పాలన, అనాలోచిత విధానాల కారణంగా దేశ ఆర్థిక వ్యవస్థ కుదేలైందని సీఎం విమర్శించారు. ఆత్మనిర్భర్ కేవలం ఓట్లు రాల్చే నినాదమే తప్ప.. ఫలితాలు తెచ్చిన పాలసీ కాదన్నది తేలిపోయిందని సీఎం అన్నారు. చిన్న, మధ్య తరహా పరిశ్రమలు దెబ్బతిన్నాయని... యువత ఉపాధికి గ్యారెంటీ లేని పరిస్థితి దాపురించిందని వ్యాఖ్యానించారు. రైతుల ఆదాయాలు రెట్టింపు చేస్తామన్న హామీ ఒట్టి మాటగా మిగిలిందన్నారు. గత పదేళ్లుగా రూపాయి విలువ పతనమవుతూ వస్తోందని... ఇప్పుడు ఆ పతనం పరాకాష్ఠకు చేరిందని అన్నారు. ఈ పరిస్థితుల్లో ఇరాన్ – ఇజ్రాయిల్ యుద్ధాన్ని సాకుగా చూపి పెట్రోల్, డీజిల్ రేట్లను పెంచడం సామాన్యుల నడ్డి విరచడమే అంటూ విరుచుకుపడ్డారు. ప్రపంచంలో భారత్‌ను మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలిపామని ఘనంగా ప్రకటించుకుంటున్న మోదీ ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని ఎలా సమర్థించుకుంటుందని రేవంత్ ప్రశ్నించారు. ఇటీవల జరిగిన నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంత ఎన్నికలకు ముందు మోదీ ప్రభుత్వం 'పెట్రోలియం ఉత్పత్తుల ధరలు పెంచం' అని
పదే పదే ప్రకటించిందని గుర్తుచేశారు. ఫలితాలు వచ్చి పది రోజులు కూడా గడవకముందే రూ.3 కు పైగా ధరలు పెంచడం ప్రజల నమ్మకాన్ని వంచించడమే అని అన్నారు. కేవలం ఓట్ల కోసం, ఎన్నికల్లో విజయం కోసం మోదీ అబద్దాలు చెబుతారని ప్రజలు భావిస్తున్నారని... ఇది విశ్వాస ఘాతుకం అవుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోలు, డీజిల్ ధరలను తక్షణం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ రేవంత్ రెడ్డి ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

# బంగారం ధరల్లో పతనం

న్యూఢిల్లీ: భారత్‌లో శనివారం కూడా బంగారం, వెండి ధరల్లో పతనం కనిపించింది. అంతర్జాతీయ అనిశ్చితులకు తోడు యూఎస్ డెట్ సెక్యూరిటీలపై రాబడులు పెరగడం, డాలర్ బలపడుతున్న నేపథ్యంలో దేశంలో బంగారం, వెండి ధరలు మరోసారి తగ్గాయి. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, శనివారం ఉదయం 10.00 గంటల సమయంలో హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర శుక్రవారంతో పోలిస్తే రూ.980ల మేర తగ్గి రూ.1,56,930కు పడిపోయింది. 22 క్యారెట్ల ఆర్నమెంటల్ పసిడి ధర కూడా రూ.900ల మేర తగ్గి రూ.1,43,850కు చేరుకుంది. నగరంలో కిలో వెండి ధర రూ.15 వేల మేర తగ్గి రూ.2.9 లక్షలకు దిగింది. దేశవ్యాప్తంగా 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర సగటున రూ.950 మేర తగ్గింది. వెండి ధరలో రూ.10 వేల మేర కోత పడింది. చెన్నైలో ప్రస్తుతం 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1,60,910కు చేరుకుంది. 22 క్యారెట్ల గోల్డ్ రూ.1,47,500 వద్ద ట్రేడవుతోంది. న్యూఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1,57,080గా, 22 క్యారెట్ల పసిడి ధర రూ.1,44,000గా ఉంది. ముంబైలో 10 గ్రాముల పసిడి ధర రూ.1,56,930కు చేరుకోగా 22 క్యారెట్ల వెండి ధర 1,43,850కు చేరింది. దేశంలోని అన్ని ప్రధాన నగరాల్లో కిలో వెండి ధర రూ.3 లక్షల మార్కు దిగువకు చేరుకుంది. చెన్నైలో గరిష్ఠంగా కిలో వెండి రూ.2.9 లక్షల వద్ద ట్రేడవుతోంది. ఇదిలావుంటే భారత కరెన్సీ సరికొత్త జీవితకాల కనిష్ఠ స్థాయికి పతనమైంది. ఫారెక్స్ ట్రేడింగ్‌లో డాలర్‌తో రూపాయి మారకం విలువ శుక్రవారం ఒక దశలో 50 పైసలు క్షీణించి రూ.96.14కు చేరుకుంది. డాలర్-రూపీ ఎక్స్ఛేంజ్ రేటు రూ.96 మార్క్‌ను దాటడం ఇదే తొలిసారి. అమెరికా-ఇరాన్ మధ్య ఉద్రిక్తతలతోపాటు అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు మళ్లీ పెరగడం, డాలర్ బలోపేతం, దేశీయంగా ధరలు మరింత ఎగబాకవచ్చన్న ఆందోళనలు ఇందుకు ప్రధాన కారణమయ్యాయి. అయితే, ఆర్‌బీఐ జోక్యంతో రూపాయి మళ్లీ కాస్త కోలుకుంది. దాంతో డాలర్‌తో మారకం రేటు 17 పైసల నష్టంతో రూ.95.81 వద్ద ముగిసింది. ఇది కనిష్ఠ ముగింపు స్థాయి కూడా. గురువారం సెషన్‌లో డాలర్‌తో రూపీ మారకం రేటు 2 పైసలు లాభపడి రూ.95.64 వద్ద క్లోజైంది. అంతర్జాతీయంగా ఆరు ప్రధాన కరెన్సీలతో పోలిస్తే డాలర్ ఇండెక్స్ 0.34 శాతం పెరిగి 99.15 స్థాయిలో ట్రేడైంది. బ్రెంట్ ముడి చమురు బ్యారల్ ధర ఒక దశ లో 3.14 శాతం పెరిగి 109.04 డాలర్లకు చేరుకుంది. 6 రోజుల్లో 2 శాతం డౌన్: గడిచిన 6 ట్రేడింగ్ సెషన్లలో డాలర్‌తో రూపాయి మారకం విలువ దాదాపు 2 శాతం క్షీణించింది. ఈ ఏడాదిలో ఇప్పటివరకు 6 శాతానికి పైగా పతనమైంది. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు, దాంతో చమురు ధరలు 100 డాలర్ల పైకి ఎగబాకడం, మన ఈక్విటీ మార్కెట్ నుంచి విదేశీ సంస్థాగత పెట్టుబడుల నిరవధిక ఉపసంహరణ, ద్రవ్యోల్బణ భయాలు, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల (ఎఫ్‌డీఐ) ప్రవాహం తగ్గడం వంటి అంశాలు మన కరెన్సీపై ఒత్తిడి పెంచాయని ఫారెక్స్ వర్గాలు పేర్కొన్నాయి. కాగా రూపాయిపై ఒత్తిడి కొనసాగనుందని మిరే అసెట్ షేర్‌ఖాన్ రీసెర్చ్ అనలిస్ట్ అనూజ్ చౌదరి అన్నారు. ముమ్ముందు సెషన్లలో డాలర్-రూపీ ఎక్స్ఛేంజ్ రేటు రూ.95.60-96.20 శ్రేణిలో కదలాడవచ్చన్నారు.

# నిజామాబాద్ జిల్లాల్లో 44 డిగ్రీల ఉష్ణోగ్రతలు



హైదరాబాద్: ఈ నెల 26న నైరుతి రుతుపవనాలు అండమాన్ నికోబార్ దీవుల మీదుగా కేరళ తీరాన్ని తాకుతాయని, అక్కడి నుంచి నాలుగైదు రోజుల్లో తెలంగాణలో ప్రవేశిస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. అయితే తెలంగాణలో మాత్రం ఎండల తీవ్ర తగ్గడం లేదు. ఆదిలాబాద్, కుమురం భీం ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్ జిల్లాల్లో 44 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదైనట్లు వాతావరణ అధికారి ధర్మరాజు తెలిపారు. మహబూబ్‌నగర్, గద్వాల, నారాయణపేట జిల్లాల్లో 41-44 డిగ్రీలు, మిగతా జిల్లాల్లో 40 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైనట్లు చెప్పారు. శనివారం భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముంది.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం.

**సివిల్-1 ఫీడర్ మరమ్మత్తు పనుల కారణంగా విద్యుత్ అంతరాయం.**

**నారాయణపేట టౌన్, మే 16 మనసాక్షి :-**

నారాయణపేట పట్టణం సివిల్ -1 ఫీడర్ మరమ్మత్తు పనుల కారణంగా ఆదివారం ఉదయం 6 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని పట్టణ ఏఈ మహేష్ గౌడ్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. సివిల్-1 పరిధిలోని సాయి విజయ్ కాలనీ , సత్యసాయి కాలనీ, చౌక్ బజార్, బ్రాహ్మణ వాడి, కలాల్ వాడి , శ్యాసన్ పల్లి రోడ్డు, దామర గిద్ద రోడ్డు ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ తెలిపారు. కావున విద్యుత్ వినియోగ దారులు, వ్యాపారస్తులు, రైతులు ఈ అంతరాయానికి సహకరించాలని ఏఈ కోరారు.

**సింగారం ఉపవిద్యుత్ కేంద్రంలో విద్యుత్ అంతరాయం ::**

నారాయణపేట మండలం సింగారం 33/11 ఉప విద్యుత్ ఉప విద్యుత్ కేంద్రంలో మరమ్మత్తుల పనుల్లో భాగంగా నేడు ఆదివారం ఉదయం ఆరు గంటల నుండి 8 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని గ్రామీణ ఏఈ సాయినాథ్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. భీమండి కాలనీ, సింగారం, షేర్నపల్లి, రాజీవ్ గృహకల్ప, నక్కరామయ్య కాలనీ, సింగారం చౌరస్తాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆయన తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఇట్టి అంతరాయానికి సహకరించగలరని కోరారు.

# అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో మజ్జిగ వితరణ

**నారాయణపేట టౌన్, మే 16 మనసాక్షి :-**



నారాయణపేట జిల్లా కేంద్రంలో శనివారం అమావాస్య సందర్భంగా అఖిల భారత అయ్యప్ప సేవా సమితి,కాకర్ల సురేష్ వెల్ఫర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మండు వేసవిని పురస్కరించుకుని పాదచారులకు మజ్జిగ వితరణ చేశారు.ఈ కార్యక్రమాన్ని అయ్యప్ప గురు స్వాములు మనోహర్ ప్రసాద్ గౌడ్, కే.భీమయ్య గౌడ్ ప్రారంబించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయ్యప్ప సేవా సమితి, కాకర్ల సురేష్ వెల్ఫర్ ట్రస్ట్ సంయుక్తంగా చలివేంద్రం నిర్వహిస్తూ ప్రజల దాహం తీర్చడం అభినందనీయం అన్నారు. వారికి ప్రజా సేవ చేసే శక్తి స్వామివారు ప్రసాదించాలని ఆకాంక్షించారు.

**గురు స్వాములకు ఘన సన్మానం ::**

మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని ప్రారంబించిన గురు స్వాములు రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు మనోహర్ ప్రసాద్ గౌడ్, మాజీ సర్పంచ్ కే. భీమయ్య, కాకర్ల భీమయ్య, కూరగాయల వ్యాపారి శశికాంత్ యాదవ్,శంభులింగం లను సురేష్ వెల్ఫర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి భక్తులు పాల్గొన్నారు.

# మంత్రి జూపల్లి కృష్ణారావు తో సర్పంచ్ అన్వర్ పాషా

**వెల్దండ మే 16 మన సాక్షి:**



తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావును శనివారం ఆయన నివాసంలో లింగారెడ్డి పల్లి గ్రామ సర్పంచ్ అన్వర్ పాషా మర్యాద పూర్వకంగా కలిసి గ్రామ అభివృద్ధికి సహకరించాలని కోరారు. గ్రామంలో నెలకొన్న అంతర్గత మురుగు కాలువలు, సిసి రోడ్లు, నూతన గ్రామపంచాయతీ భవనం, లింగారెడ్డి పల్లి నుండి జూపల్లి వరకు బిటి రోడ్డు, విద్యుత్ తదితర సమస్యలను మంత్రి దృష్టికి తీసుకుపోవడం జరిగింది. సానుకూలంగా స్పందించిన మంత్రి అభివృద్ధికి సహకరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పంతుల నాయక్, సీనియర్ నాయకులు లాలునాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాలని బీఆర్ఎస్ మహా ధర్నా

**వెల్దండ మే 16 :**



పెట్రోల్, డీజిల్ పై మూడు రూపాయలు పెంచి సామాన్య, మధ్యతరగతి ప్రజలపై వారం వేయడానికి తక్షణమే ఉపసంహరించుకోవాలని వెల్దండ మండల బారాస పార్టీ ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోని హైదరాబాద్ శ్రీశైలం ప్రధాన జాతీయ రహదారిపై శనివారం బైటాయించి రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, మండల పార్టీ రాంరెడ్డిలు మాట్లాడుతూ.. కేంద్రంలో ఉన్న బీజేపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 12 సంవత్సరాల కింద రూ. 55 రూపాయలు ఉన్న పెట్రోల్ ధర నేడు రూ.113 వచ్చిందన్నారు. దేశంలో అందరికీ సరిపడా చివరి నిల్వలు ఉన్నాయని నమ్మబలికిన కేంద్ర ప్రభుత్వం ఐదు రాష్ట్రాల ఎన్నికల పూర్తయిన వెంటనే చమురు ధరలు పెంచడం దారుణమన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధిక ధరలతో సామాన్యుల పై పెను భారం మోపుతున్నాయన్నారు.అనంతరం కార్యాలయంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి, తరుగు లేకుండా కొనుగోలు చేయాలన్నారు. ఈ రాస్తారోకో సందర్భంగా రహదారిపై అరకిలో మీటర్ మేర ట్రాఫిక్ జామై వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. స్థానిక ఎస్సై యుగంధర్ రెడ్డి రాస్తారోకో దగ్గరకు చేరుకొని పోలీస్ సిబ్బంది సహాయంతో వాహనాలను నియంత్రించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి విజితా రెడ్డి, మాజీ ఎంపీపీ అనిల్ కుమార్, నాయకులు కానుగుల జోగయ్య కన్యాకుమారి, సర్పంచ్ శ్రీనివాసులు,గండికోట రాజు, తిరుమలరావు, మాజీ ఉపసర్పంచ్ రాజు నాయక్, పకాడీ. జగదీశ్వర్, డీలర్ వెంకటయ్య, మాజీ ఎంపీటీసీలు లింగం, జ్యోతి నిరంజన్, హనుమంతు నాయక్ , యువ నాయకుడు పోలే అశోక్, జంగిలి యాదగిరి, జంగిలి ఆనంద్, ప్రవీణ్, లాలయ్య, నరసింహ,వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# వరి కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలి



**కుల్కచర్ల, మే 16, మన సాక్షి:**

తెలంగాణ ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన ప్రారంభించిన వరి కొనుగోలు కేంద్రాలను పారదర్శకంగా నిర్వహించాలని స్థానిక ఎంపీడీవో రామకృష్ణ అన్నారు. శనివారం కుల్కచర్ల మండల పరిధిలోని అంతారం గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా స్థానిక ఎంపీడీవో రామకృష్ణ మాట్లాడుతూ.... రైతులు పండించిన ప్రతి ధాన్యాన్ని ఎలాంటి అవకతవకలు జరగకుండా ధాన్యం కొనుగోలు చేయాలని అన్నారు. రైతులకు అందుబాటులో గని సంచులు మరియు త్రాగునీటిని ఏర్పాటు చేయాలని వరి కొనుగోలు కేంద్రాల ఇన్చార్జి లకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కుల్కచర్ల స్థానిక ఎంపీడీవో రామకృష్ణ, అంతారం ఇంచార్జ్ జిపిఓ నీరటి స్వప్న, పంచాయతీ కార్యదర్శి ఎల్లమ్మ, కేంద్ర ఇన్చార్జ్ బోయిని సాయన్న, చీమ వెంకటయ్య మరియు హమాలి కూలీలు రైతులు పాల్గొనడం జరిగింది.

# ప్రకృతి విపత్తులను ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధం.

**జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక.**

**నారాయణపేట టౌన్,మే 16 మనసాక్షి :-**



భవిష్యత్తు లో వచ్చే ప్రకృతి విపత్తులను ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం కార్యాచరణ ను సిద్ధం చేసుకున్నట్లు జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక తెలిపారు. పర్యావరణ విపత్తులను ఎలా ఎదుర్కోవాలి? ఎలా సన్నద్ధం కావాలని శనివారం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని మక్తల్ నియోజక వర్గం కృష్ణానది లో ప్రవాహం పెరిగి వరదలు, వరద ఉధృతి వచ్చే ప్రమాదం ఉంటుందని, గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని, భవిష్యత్తు లో ప్రమాదాలు సంభవిస్తే ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ఆయా ప్రభుత్వ శాఖలు ఏ విధంగా స్పందించాలి?. తీసుకోవాల్సిన ముందస్తు కార్యాచరణ ఏమిటి అన్నదానిపై చర్చించారు. సమావేశంలో రూపొందించుకున్న కార్య చరణతో ఈ నెల 18 న ఉదయం 8 గంటల నుంచి జిల్లాలోని ఎంపిక చేసిన 7 ప్రాంతాల్లో మాక్ డ్రిల్ చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. మాక్ డ్రిల్ కు ఎలా సిద్ధం కావాలి, డ్రిల్ లో ఏం చేయాలి అనే విషయాలపై కలెక్టర్ అధికారులకు తగిన సలహాలు, సూచనలు ఇచ్చారు. సోమవారం ఉదయం మాక్ డ్రిల్ చేసేందుకు జిల్లాలోని నదీ పరివాహక ప్రాంతమైన హిందూపూర్, వాసు నగర్ లో 5 ప్రాంతాలతో పాటు మక్తల్ నియోజక వర్గ కేంద్రంలోని ఎల్లమ్మ కుంట కాలనీ, మక్తల్ ఏరియా ఆసుపత్రి ని ఎంపిక చేసినట్లు ఆమె వెల్లడించారు. అంతేకాకుండా జిల్లా కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్, మక్తల్ రిలీఫ్ క్యాంప్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అంతకు ముందు కలెక్టర్ కృష్ణా నదిలో ఎన్ని క్యూసెక్కుల నీళ్ళు వస్తే వరద ఉధృతి పెరుగుతుందని? వరద సమాచారం వచ్చిన వెంటనే తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్త చర్యల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. 7లక్షల క్యూసెక్కుల నీళ్ళు ఎగువన ఉన్న నారాయణ పూర్ నుంచి వస్తే మూడు గంటలలోపు కృష్ణా నదికి వరద ఉధృతి పెరుగుతుందని, నదీ పరివాహక ప్రాంతాలు జల మయం అయ్యో ప్రమాదం ఉందని కలెక్టర్ కు వివరించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, ఎస్. డీ. సీ రాజేందర్ గౌడ్, ఎఫ్ ఆర్ వో సురేష్ రెడ్డి, ఏవో శ్రీధర్, ఆర్టీవో మేఘా గాంధీ, సీపీఓ ఖాఘా వాహన్, పశు సంవర్ధక శాఖ అధికారి ఈశ్వర్ రెడ్డి, సీఐ శివ శంకర్, కలెక్టరేట్ అధికారిని కల్యాణి, సంబంధిత అధికారులు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

# అభివృద్ధి నిర్మాణ పనులలో వేగం పెంచాలి

**జూన్ 2 న ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలి.**

**జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆదేశం.**

**నారాయణపేట టౌన్, మే 16 మనసాక్షి :-**



నారాయణ పేట జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి పనుల నిర్మాణాలను వేగంగా చేయించి జూన్ 2 ( రాష్ట్ర అవతరణ దినం) వ రోజున ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ సీహెచ్. ప్రియాంక అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండలాల లో వివిధ నిధులతో కొనసాగుతున్న పలు నిర్మాణ పనుల పై శనివారం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో ఎస్. ఈ లు, ఈ ఈ లు, డీ ఈ లు, ఏ ఈ లతో కలెక్టర్ సుదీర్ఘ సమీక్ష జరిపారు. ముందుగా జిల్లా కేంద్రానికి సంబంధించి మెడికల్ కళాశాల, ఎంసీహెచ్, నర్సింగ్ కళాశాల నిర్మాణ పనులు ఎంత వరకు వచ్చాయి అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. అయితే మెడికల్ కళాశాల వద్ద ఒక్క బోరు కూడా పడలేదని, మరి నిర్మాణ పనులకు క్యూరింగ్ ఎలా చేస్తున్నారని కలెక్టర్ అధికారులను ప్రశ్నించారు. మెడికల్ కళాశాల సమీపంలో ఒక రైతు పొలానికి చెందిన ప్రైవేటు బోరు నుంచి నీటిని క్యూరింగ్ కు వాడుకుంటున్నామని అధికారులు కలెక్టర్ కు జవాబు ఇచ్చారు. ప్రభుత్వ భవన నిర్మాణాలు ఎక్కడ జరిగినా ముఖ్యంగా మెడికల్ కాలేజీ వద్ద తప్పకుండా వాన నీటి సంరక్షణ ( ఇంకుడు గుంతలు) చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి లో జనరేటర్ ఎంతో అవసరమని కానీ ఎందుకు వినియోగంలో లేదని ప్రశ్నించారు. జనరేటర్ ను వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. జిల్లాలో ఏ ఏ మండలాల్లో కస్తూర్బా గాంధీ పాఠశాలలో మరమ్మతు పనులు జరుగుతున్నాయని ఆరా తీశారు. వాటితో పాటు పీఎం శ్రీ స్కూల్స్ లలో సైన్స్ ల్యాబ్స్ నిర్మాణాలను పాఠశాలల పునః ప్రారంభం నాటికి పూర్తి చేయాలని ఆమె ఆదేశించారు. 2023-24, 2024-25 సంవత్సరం నాటి పనులన్నింటినీ పూర్తి చేయాలన్నారు. మక్తల్ లో వంద పడకల ఆస్పత్రి నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని, అకాడమిక్ బ్లాక్ నిర్మాణం పూర్తయిందని అధికారులు తెలపగా, పనుల్లో వేగం పెంచాలని కలెక్టర్ ఆదేశించారు. మక్తల్ లో జూనియర్ కళాశాల అదనపు గదుల నిర్మాణం, అలాగే మద్దూరు ఎస్సీ బాలుర వసతి గృహా మరమ్మతు పనుల గురించి కలెక్టర్ ప్రస్తావించారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలో ఏమైనా మరమ్మతు పనులు ఉంటే వేసవి సెలవులు ముగిసే లోపు పూర్తి చేయాలని ఆమె స్పష్టం చేశారు. జిల్లా కేంద్రానికి సమీపంలోని వృత్తి నైపుణ్య శిక్షణా కేంద్రం పక్కన సమీకృత చేనేత భవన నిర్మాణం పూర్తయిందని అధికారులు తెలపగా జూన్ 2 న ప్రారంభానికి సిద్ధంగా ఉందా అని అడిగి, అంతలోపు మిగతా పనులేమైనా ఉంటే పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధంగా ఉంచాలన్నారు. ఇక జిల్లా కేంద్రంలోని మూడు ఓవర్ హెడ్ 10 లక్షల లీటర్ల ట్యాంకుల నిర్మాణాలు ఆగస్టు వరకు పూర్తి చేయాలని ఆమె సూచించారు. మక్తల్ పట్టణంలో మిషన్ భగీరథ నీటి సరఫరా తో పాటు సంగం బండ రిజర్వాయర్ నుంచి తాగునీటి సరఫరా కు ప్రత్యామ్నాయ పథకాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు తయారు చేస్తున్నట్లు మిషన్ భగీరథ ఈ ఈ లు శ్రీనివాస్ రావ్, రంగారావు తెలిపారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ.. మన్యం కొండ నుంచి జిల్లాకు మిషన్ భగీరథ పథకం ద్వారా రోజుకు ఎన్ని లీటర్ల నీటి సరఫరా జరుగుతుందో తనకు జాబితా ఇవ్వాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. జిల్లాలో మిషన్ భగీరథ పథకం ద్వారా మండలాల వారీగా ఏ ఏ పనులు జరుగుతున్నాయో ఏ ఈ లను అడిగి తెలుసుకున్నారు. నిర్ణీత సమయంలో ఆయా పనులను పూర్తి చేయాలన్నారు. వేసవి కాలం తర్వాత పనులు చేస్తే లాభం లేదన్నారు. జిల్లాలో ఆర్ అండ్ బీ పరిధిలో జరుగుతున్న రోడ్ల పనులు, కలెక్టరేట్ నూతన భవన నిర్మాణ పనుల గురించి ఆ శాఖ అధికారులతో కలెక్టర్ చర్చించారు. పనులు మరింత వేగవంతం చేయాలన్నారు. జిల్లా మహిళా సమాఖ్య భవనాన్ని కూడా జూన్ 2 లోపు ప్రారంభానికి సిద్ధం చేయాలని తేల్చి చెప్పారు. గుండుమాల్, కొత్తపల్లి మండలాల సమీకృత భవన సముదాయాల నిర్మాణ పనులు, కాడ నిధులతో చేపట్టిన పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఇంజనీరింగ్ శాఖల అధికారులతో ఇది తనకు తొలి సమావేశం అని, వచ్చే సమావేశానికి ఏ ఈ లు ఎన్ని పనులు పూర్తి చేశారో? ఎన్ని పర్యటనలు చేశారో నివేదికలతో రావాలని, ఇతర జిల్లాలకు ఇన్ ఛార్జ్ గా ఉన్నామని కారణాలు చెప్పవద్దని, ఈ జిల్లాలో ఖచ్చితంగా గురు,శుక్ర, శని వారాల్లో అందుబాటు లో ఉండాలని ఆదేశించారు. అభివృద్ధి నిర్మాణ పనులు, శంకు స్థాపనలు, ప్రారంభోత్సవాలలో విధిగా ప్రోటోకాల్ పాటించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో టీజీ ఎం ఐ డీ సి ఈ ఈ వేణు గోపాల్, పీ ఆర్ ఈ ఈ అశోక్, ఆర్ అండ్ బీ ఎస్. ఈ. వెంకట రమణ, ఆయా శాఖల డీ ఈ లు, ఏ ఈ లు పాల్గొన్నారు.

# చిట్కుల్లో శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం కమనీయం





## లోక కళ్యాణార్థం నీలం కవిత మధు దంపతుల సంకల్పం

## గోవింద నామస్మరణతో మారుమోగిన పరిసరాలు

**పటాన్చెరు, మే 16/(మనసాక్షి) :**

పటాన్చెరు నియోజకవర్గంలోని ఆధ్యాత్మికత వెల్లివిరిసేలా, భక్తుల జయజయధ్వానాల మధ్య ఇస్నాపూర్ మున్సిపాలిటీ చిట్కుల్ లోని ఎన్ ఎం ఆర్ క్యాంపు కార్యాలయం ఒక మినీ తిరుపతిని తలపించింది. శుక్రవారం మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ నీలం మధు ముదిరాజ్ - కవిత దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా ఫసల్వాది జ్యోతిర్వస్తు పీఠం మహేశ్వర సిద్ధాంతి శర్మ, భూపతి స్వామి వార్ల ఆశీస్సులతో సిరిసిల్ల బీటుకూరి నవీన్ ఆచార్య పర్యవేక్షణలో నిర్వహించిన శ్రీ అలివేలు మంగ పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం కన్నుల పండువగా, అత్యంత వైభవంగా జరిగింది. లోక కళ్యాణార్థం, తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలనే సత్సంకల్పంతో నిర్వహించిన ఈ వేడుకకు భక్తజనం పోటెత్తింది.కళ్యాణ మహోత్సవం కోసం చిట్కుల్ లోని ఎన్ ఎం ఆర్ క్యాంప్ కార్యాలయం ఆవరణలో సర్వాంగ సుందరంగా భారీ వేదికను తీర్చిదిద్దారు. సిరిసిల్ల నుండి విచ్చేసిన పండిత బృందం ఈ క్రతువును శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఉదయం నుండే మంగళ వాయిద్యాలు, వేద పఠనాలతో ఈ ప్రాంతమంతా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. శ్రీనివాసుడు, అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను పట్టువస్త్రాలు, విశేష ఆభరణాలతో అలంకరించి వేదికపైకి తీసుకురావడంతో భక్తుల గోవింద నామస్మరణతో ఆ ప్రాంతం మారుమోగిపోయింది.

నీలం కవిత నీలం మధు దంపతులు సంప్రదాయబద్ధంగా పీఠంపై కూర్చుని కళ్యాణ క్రతువులో పాల్గొన్నారు. విఘ్నేశ్వర పూజతో ప్రారంభమైన ఈ వేడుకలో పుణ్యాహవాచనం, విష్వక్సేన ఆరాధన, అంకురార్పణ వంటి ఘట్టాలను అర్చకులు అత్యంత భక్తిశ్రద్ధలతో పూర్తి చేశారు. అనంతరం స్వామివారికి, అమ్మవార్లకు కంకణధారణ గావించి, ప్రవరను చదివి వినిపించారు. జీలకర్ర బెల్లం ఉంచే సమయానికి భక్తుల హర్షధ్వానాల మధ్య ఆధ్యాత్మిక ఉద్వేగం నెలకొంది. లోక రక్షకుడైన శ్రీనివాసుడు అమ్మవార్ల మెడలో మాంగల్యధారణ గావించిన ఘట్టం భక్తుల కళ్లకు కట్టినట్లుగా సాగింది. నీలం కవిత మధు దంపతులు స్వామివారికి ముత్యాల తలంబ్రాలను సమర్పించి తమ భక్తిని చాటుకున్నారు.

ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ.. “శ్రీవారి కృపాకటాక్షాలు రాష్ట్ర ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, ప్రతి ఇంట్లో సుఖసంతోషాలు వెల్లివిరియాలని ఈ కళ్యాణాన్ని నిర్వహించామని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్న మాకు ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం ఎంతో మానసిక తృప్తిని ఇచ్చిందని వివరించారు. ఎన్నికలలో గెలుపోటములతో సంబంధం లేకుండా నిరంతరం ప్రజల చెంత ఉండి సేవలందిస్తామని వారు ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు.

ఈ వేడుకను వీక్షించేందుకు చిట్కుల్‌తో పాటు పటాన్‌చెరు, ఇస్నాపూర్ మున్సిపాలిటీ, ముత్తంగి తో పాటు నియోజకవర్గంలోని పలు ప్రాంతాల నుంచి భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు.

అంతకుముందు నీలం కవిత మధు దంపతుల వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని వారి నివాసంలో ప్రత్యేక పూజలు, యజ్ఞాధి కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమాలకు టీజీఐఐసీ చైర్మన్, డీసీసీ ప్రెసిడెంట్ నిర్మల జగ్గారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, పటాన్చెరు ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్, మెదక్ డీసీసీ ప్రెసిడెంట్ ఆంజనేయులు గౌడ్, మహిళా కమిషన్ మెంబెర్ శశికళ యాదవ రెడ్డి, సిద్దిపేట ఇంచార్జ్ పూజల హరికృష్ణ, పటాన్చెరు ఏఎంసీ చైర్మన్ శివానందం, ఇస్నాపూర్ మున్సిపాలిటీ కమీషనర్, కౌన్సిలర్లు, పటాన్చెరు డీఎస్పీ ప్రభాకర్, సీఐ వినాయక్ రెడ్డి, ఐ న్ టి యూ సి జిల్లా ప్రెసిడెంట్ నరసింహ రెడ్డి, విచ్చేసి ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. కళ్యాణం అనంతరం విచ్చేసిన భక్తజనానికి అన్నదాన కార్యక్రమం నిర్వహించి, స్వామివారి లడ్డుప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ రంగాల ప్రముఖులు, కాంగ్రెస్ మండల,బ్లాక్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు.

# మానవ అక్రమ రవాణా అడ్డుకోవడం అందరి బాధ్యత

**సీనియర్ సివిల్ జడ్జి విద్యానాయక్.**

**నారాయణపేట టౌన్, మే 16 మనసాక్షి :-**



మానవ అక్రమ రవాణాను అడ్డుకోవడం మనందరి బాధ్యత అని, దోపిడీ రహిత సమాజాన్ని నిర్మించుకోవాలనీ,మానవ అక్రమ రవాణా బాధితుల పట్ల సమాజం చూపే వివక్ష మారాలని నారాయణపేట సీనియర్ సివిల్ జడ్జి వింధ్య నాయక్ అన్నారు. నారాయ ణపేటలోని రెవిన్యూ డివిజనల్ కార్యాలయం ఆవరణలో జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ ప్రధాన తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు సీనియర్ సివిల్ జడ్జి వింధ్య నాయక్ అధ్యక్షతన మానవ అక్రమ రవాణా,'వాణిజ్య లైంగిక దోపిడీ' పై శనివారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. దానిలో భాగంగా సీనియర్ సివిల్ జడ్జి వింధ్య నాయక్ మాట్లాడుతూ అమాయక మహిళలు, పిల్లలు ఈ రక్కసి బారిన పడుతున్నారనీ, మెరుగైన భవిష్యత్తు, ఉద్యోగం లేదా మంచి జీవితాన్ని ఇస్తామంటూ మాయమాటలు చెప్పి, వారిని బలవంతంగా చీకటి ప్రపంచంలోకి లాగుతున్నారనీ ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో దీనిపై ప్రజలకు, ముఖ్యంగా యువతకు అవగాహన కలిగి ఉండాలనీ అన్నారు. రక్షించబడిన బాధితులకు వైద్య, మానసిక సాయం, ఉపాధి అవకాశాలు కల్పించి వారిని సమాజంలో భాగస్వామ్యం చేయాలన్నారు. మానవ అక్రమ రవాణా ఇది ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నేరపూరిత వ్యాపారం, ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మందిని, ప్రధానంగా మహిళలు,పిల్లలను ప్రభావితం చేస్తుందన్నారు. అక్రమ రవాణాదారులు బాధితులను నియంత్రించ డానికి తరచుగా హింస, బెదిరింపులు, రుణ బానిసత్వం, గుర్తింపు పత్రాలను స్వాధీనం చేసుకోవడం వంటి పద్ధతులను ఉపయోగిస్తారన్నారు. ప్రాణాలతో బయటపడిన వారిని ఒక తీవ్రమైన నేరానికి బాధితులుగా చూడాలనీ తెలిపారు, అంతేగాని నేరస్థులుగా కాదు, చట్టం అమలు, సామాజిక స్పందనలు పునః బాధితులుగా మారడం, కళంకం, శిక్షలను నివారించాలనీ సూచించారు. నిజమైన న్యాయానికి సమగ్ర పునరావాసం అవసరం అన్నారు. ఇందులో సురక్షితమైన గృహవసతి, వైద్య, మానసిక ఆరోగ్య సంరక్షణ, న్యాయ సహాయం, పునః అక్రమ రవాణాను నివారించడానికి
ఆచరణీ యమైన జీవనోపాధి ప్రత్యా మ్నాయాలు ఉంటాయన్నారు. యుక్తవయస్సు రాకముందే పెళ్లి చేయడం సరైన విద్య, నైపుణ్యాలు లేకపోవడం వల్ల భవిష్యత్తులో ఉద్యోగావకాశాలు కోల్పోయి, ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటా రన్నారని పేర్కొన్నారు. బాల్య వివాహాల కి పూర్తిగా అడ్డుకట్ట వేయాలనీ బాల్యకార్మిక వ్యవస్థ ని రూపుమాపాలనీ కోరారు. జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సంస్థ ద్వారా పేదవారు 15100 నెంబర్ కి కాల్ చేసి ఉచిత న్యాయాన్ని పొందవచ్చు అని లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కే.లక్ష్మి గౌడ్ తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డీఓ ఎల్ రమేష్ , ప్రాజెక్ట్ డైరెక్టర్ శంకర్ నాయక్,కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు నందు నామాజీ,డి సి పి యు తిరుపతయ్య ,
క్రాంతి రేఖ, నర్సిములు,డాక్టర్.జాం రాజ్, ఏ. వెంకటేశ్వర్లు , అశోక్ కుమార్, విజయ కుమార్, క్రాంతి, పీ.ఎల్.విస్, ఆశ కార్యకర్తలు, మహిళా సంఘాలు పాల్గొన్నారు.

# దొంగతనాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**చిన్న గూడూరు మండల ఎస్సై కుశ కుమార్**

**చిన్న గూడూరు మే 16 మన సాక్షి**



మహబూబాబాద్ జిల్లాలోని ఇటీవల తొర్రూర్ మండలంలోని చీకటయపాలెం,గ్రామంలో రాత్రి పూట ఇంటి ఆరు బయట పడుకున్న ఇద్దరు వేరువేరు ఆడవాళ్ళ మెడలోని పుస్తెలతాడులను తెంపి దొంగిలించుకు పోయిన గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనాలకు పాల్పడుతున్నారని, ఎస్సై కుశ కుమార్ అన్నారు అలాగే ఎస్సై మాట్లాడుతూ, చిన్నగూడూరు మండల ప్రజలందరికీ, రాత్రి పూట ఇల్లు లేదా కల్లాల దగ్గర ఆరు బయట పడుకునే పురుషులు, మహిళలు జాగ్రత్త వహించి, ప్రజలు అప్రమత్తంగా, ఉండాలని అని ఎస్సై కుశకుమార్ అన్నారు,ఈ మధ్యకాలంలో చైన్ స్నాచింగ్‌లపై అప్రమత్తంగా ఉండాలి, అని ఇటీవల రాష్ట్రంలో గుర్తుతెలియని వ్యక్తులు చైన్ స్నాచింగ్ ఘటనలకు పాల్పడుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,గ్రామాల్లో అనుమానాస్పదంగా ఎవరైనా వ్యక్తులు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.అలాగే గ్రామ సర్పంచులు,గ్రామాల్లో ప్రచారం నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలని,ప్రజల సహకారంతోనే నేరాలను అరికట్టగలమని, ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి తమ భద్రతపై శ్రద్ధ వహించాలని,ఎస్సై కుశ కుమార్ అన్నారు.

# నూతన ఎస్సైని సన్మానించిన సర్పంచ్

**వెల్దండ మే 16 (మనసాక్షి):**



వెల్దండ పోలీస్ స్టేషన్లో స్టేషన్ హౌస్ ఆఫీసర్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన యుగంధర్ రెడ్డిని మండల పరిధిలోని గుండాల గ్రామ సర్పంచ్ జక్కుల శిరీష వెంకటేష్ యాదవ్ శనివారం మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఎస్సై గుండాల గ్రామంలో శాంతిభద్రతలకు నిఘా నేత్రాలు ఏర్పాటు చేయాలని సర్పంచ్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఆంజనేయులు, యువ నాయ కులు కొమ్ము జగన్, మేడమోని శ్రీను, బాలరాజు, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# బాలల రక్షణలో పోక్సో చట్టం కీలకం

**జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్.**

**నారాయణపేట టౌన్, మే 16 మనసాక్షి :-**



బాలల పరిరక్షణలో పోక్సో చట్టం అత్యంత కీలకమని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ అన్నారు.పిల్లలపై లైంగిక నేరాలను అరికట్టేం దుకు అమలులో ఉన్న పోక్సో చట్టం గురించి ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.పిల్లల రక్షణ, వారి హక్కుల పరిరక్షణ కోసం ఈ చట్టం ఎంతో కీలకమని పేర్కొన్నారు.పిల్లలపై లైంగిక దాడులు, వేధింపులు, దుర్వినియోగం వంటి నేరాలకు పాల్పడిన వారిపై పోక్సో చట్టం కింద కఠిన శిక్షలు విధించబడ తాయని తెలిపారు. ఈ చట్టం ప్రకారం 18 సంవ త్సరాల లోపు ఉన్న ప్రతి ఒక్కరినీ "పిల్లలు"గా పరిగ ణిస్తారని, వారిపై జరిగే ఏ విధమైన లైంగిక నేరమైనా తీవ్రంగాపరిగణిం చబడుతుందని స్పష్టం చేశారు.పిల్లలపై జరిగే నేరాలను దాచిపెట్టడం లేదా రాజీ ప్రయత్నాలు చేయడం చట్టవిరుద్ధమని, ఇలాంటి కేసుల్లో తప్పనిసరిగా పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్పీ హెచ్చరించారు. బాధితులకు న్యాయం చేయడంలో పోలీసులు అత్యంత సున్నితంగా, వేగంగా స్పందిస్తారని తెలిపారు .తల్లిదండ్రులు తమ పిల్లలతో స్నేహపూర్వకంగా మాట్లాడి, మంచి-చెడు స్పర్శల గురించి అవగాహన కల్పించాలని సూచించారు. పిల్లలు ఇంటి దగ్గర ఉన్న, పక్క ఇంట్లో వదిలి వెళ్లిన, పాఠశాలలు, కళాశాలలు, అంగన్‌వాడీలు మరియు ఇతర విద్యాసంస్థలు తల్లిదండ్రులు తమ పిల్లల భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎస్పీ తెలిపారు.సమాజంలో ఎక్క డైనా పిల్లలపై అనుమానా స్పద ఘటనలు గమనించినట్లయితే వెంటనే పోలీ సులకు డయల్ 100 కు లేదా చైల్డ్ హెల్ప్‌లైన్ 1098కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచు తామని భరోసా ఇచ్చారు.పోక్సో చట్టం అమలులో పోలీస్ శాఖ కట్టుదిట్టంగా వ్యవహరిస్తుందని, పిల్లల భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించబోమని ఎస్పీ స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ పిల్లల రక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

# పాడి ఆవుల చోరీ.. రైతుల ఫిర్యాదు

**వెల్దండ మే 16 మన సాక్షి:**



వెల్దండ మండలంలోని వివిధ గ్రామాలలో పాడి ఆవులు చోరీకి గురయ్యాయని వెల్దండ పోలీస్ స్టేషన్ లో పాడి రైతులు ఎస్సై యుగంధర్ రెడ్డికి ఫిర్యాదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వెల్దండ మండల కేంద్రం నుంచి బైరాపూర్ గ్రామం వరకు 8 ఆవులను దొంగిలించడం జరిగిందని తెలిపారు. గుండాల గ్రామానికి చెందిన కొమ్ము బసవయ్య 2 ఆవులు, బండోనిపల్లి మందగళ్ళ లక్ష్మయ్యవి 2 ఆవులు, ఇస్లావత్ వాల్యా 2 ఆవులు, దుబ్బ తండ జర్పుల వెంకటేష్ 2 ఆవులు మొత్తం ఎనిమిది ఆవులను శుక్రవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించారని శనివారం పాడి రైతులు తయారు చేశారు. ఆవులు అపహరించడం వల్ల తాము ఉపాధి కోల్పోయామని, ప్రభుత్వం తమను ఆదుకోవాలని కోరారు.

# పారిశుధ్య విభాగంలో అక్రమాలపై విచారణ జరిపించాలి

**కరీంనగర్ మే 16, మనసాక్షి :**



కరీంనగర్ మున్సిపల్ పారిశుధ్య విభాగంలో కొందరు అధికారులు, మధ్యవర్తులు కలిసి చేస్తున్న వసూళ్ల దందా తీవ్ర స్థాయికి చేరుకుందని తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు క్యాదాసి ప్రభాకర్ ఆరోపించారు. శనివారం ఆయన ఓ పత్రిక ప్రకటన విడుదల చేశారు. పారిశుధ్య కార్మికుల చెమటను దోచుకుంటూ హాజరు, షిఫ్ట్‌ల పేరుతో, కాంట్రాక్టుల పదోన్నతి పేరుతో వేల రూపాయలు అక్రమంగా వసూలు చేస్తున్నారనే వస్తున్న ఆరోపణలు రావడం సిగ్గుచేటన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే పారిశుధ్య కార్మికులను మానసికంగా, ఆర్థికంగా వేధిస్తూ డబ్బులు ఇవ్వకపోతే పని ఉండదంటు బెదిరింపులతో దోపిడీ చేయడం చేస్తున్నారని ఆరోపించారు. పేదల కడుపు కోసి అవినీతి సామ్రాజ్యం నిర్మించుకునే వారిని తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం ఎట్టి పరిస్థితుల్లో సహించబోమన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాజ్యాంగం ఇచ్చిన హక్కులను కాలరాస్తూ, కార్మికుల గౌరవాన్ని తుంగలో తొక్కే ఈ అవినీతి గ్యాంగ్‌పై వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ పారిశుధ్య విభాగంలో జరుగుతున్న అక్రమ వసూళ్లపై న్యాయ విచారణ జరపాలని జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ లను కోరారు. విచారణలో అక్రమాలకు పాల్పడినట్లు తేలిన అధికారులను వెంటనే సస్పెండ్ చేసి కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే అవినీతి వ్యవహారాలపై ప్రజలకు శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు. లేని యెడల ప్రజల మధ్యకు వెళ్లి ఈ అవినీతి బండారాన్ని బయటపెట్టి భారీ ఉద్యమానికి శ్రీకారం చూడతామని హెచ్చరించారు.

# పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను ఎప్పుడూ తగ్గిస్తారు



**వైస్సార్సీపీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్**

**రామసముద్రం మే 16 మనసాక్షి**

అన్నమయ్య జిల్లా దేశంలో అత్యధికంగా ధరలు వున్న రాష్ట్రంగా ఆంధ్ర. పెరిగిన ధరలు ఇప్పుడు మీకు కనిపించవా.
పెరిగిన పెట్రోలు డీజిల్ ధరలు ఎప్పుడూ తగ్గిస్తారు.మంత్రి లోకేష్ అంటూ మదనపల్లె వైస్సార్సీపీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ ప్రశ్నించారు. నాడు దేశ వ్యాప్తంగా పెరిగిన పెట్రోలు డీజిల్ ధరలు వైస్సార్సీపీ ప్రభుత్వం, జగన్మోహన్ రెడ్డి పెంచినట్లు ట్రోల్స్ చేసిన మీకు నేడు పెరిగిన ధరలపై ఏమీ సమాధానం చెబుతారని, గతంలో పెట్రోలు బంకు వద్ద లోకేష్ చూపిన ధరల ఫోటోను చూపించారు. నాడు వేళేత్తి చూపిన మీరు, నేడు కూడా చూపండని ఎద్దేవా చేశారు. దేశంలోనే అత్యధికంగా ఆంధ్రరాష్ట్రంలో పెట్రోలు డీజిల్ ధరలు చేరాయని అన్నారు. పెరిగిన పెట్రోలు డీజిల్ ధరలతో రాష్ట్రంలో నిత్యావసర సరుకుల ధరలు చుక్కలనంటుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పెరిగున ధరలు తగ్గిస్తారు, లేదా తగ్గేంత వరకు వైస్సార్సీపీ పోరాటం చేస్తుందని పేర్కొన్నారు ప్రభుత్వం పెట్రోల్ పై 3.29 పై, డీజిల్ పై 3.14పై పెంచిందన్నారు. ఆంధ్రప్రదేశ్ లో పెట్రోల్ లీటరు 113, డీజిల్ రూ.101 చేరిందని తెలిపారు. రవాణా రంగం కుదేలవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. పశ్చిమ ఆసియా యుద్ధ పరిస్థితులను అడ్డం పెట్టుకుని కేంద్రం లోని ఎన్ డి ఏ ప్రభుత్వం ధరల పెంపు చేసిందని అన్నారు. నాటి వైసీపీ ప్రభుత్వం పై చంద్రబాబునాయుడు, పవన్ కళ్యాణ్, నారా లోకేష్ చేసిన విమర్శలు, ప్రచారంపై మండిపడ్డారు. మీ వరకు వచ్చే సరికి నోరు మెదపడం లేదని, ధరలు తగ్గించి ప్రజలపై భారం తగ్గించాలని డిమాండ్ చేశారు.

# ఉత్సాహ భరితంగా ప్రజా పాలన ఉత్సవం.

**నారాయణపేట టౌన్, మే 16 మనసాక్షి :-**



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠా త్మకంగా నిర్వహిస్తున్న "99 రోజుల కార్యాచరణ ప్రణాళిక -- ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" లో భాగంగా శనివారం నిర్వహించిన 6వ రోజు "కళా వైభవం" కార్యక్రమం బాలకేంద్రం ఆధ్వర్యంలో ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లాలోని విద్యార్థులు చిత్రలేఖనం, హస్తకళలు, సాంస్కృతిక ప్రదర్శనలు, వివిధ కళారూపాలలో అత్యంత ప్రతిభ కనబరిచి అందరినీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి విద్యార్థిని జిల్లా విద్యాశాఖ అభినందిం చింది.వివిధ పోటీలలో విజే తలుగా నిలిచిన విద్యార్థు లకు ప్రశంసా పత్రాలు, మెమెంటోలు అందజేసి ఘనంగా సత్కరించారు. విద్యార్థులలో సృజనాత్మకత, కళాపట్ల ఆసక్తి , ఆత్మవిశ్వా సాన్ని పెంపొందించే దిశగా నిర్వహించిన ఈ కార్యక్రమం విజయవంతం కావడం పట్ల జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో, ఏఎంఓ విద్యాసాగర్ ,సీఎంఓ రాజేంద్రకుమార్,ఎస్ఓ నాగార్జున రెడ్డి ,బాలకేంద్రం సిబ్బంది మహిపాల్, సంగ నర్సిములు , జ్ఞానామృత, శ్రీకాంత్ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఉద్యమకారులను గుర్తించిన..సీఎం




**వెల్దండ మే 16 మన సాక్షి:**

తెలంగాణ ఉద్యమకారులను గుర్తించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే దక్కుతుందని నాగర్ కర్నూల్ జిల్లా ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు జంగిలి నిరంజన్ అన్నారు. ఉద్యమకారులకు రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు ఓరుగంటి ఆధ్వర్యంలో జరిగిన పోరాటాన్ని గుర్తించి జీవో 679 విడుదల చేసిన సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, కేశవరావు, మంత్రి పొన్నం ప్రభాకర్, కోదండరాం, రాములు నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతూ శనివారం మండల కేంద్రంలో ఉద్యమకారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నిరంజన్ మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో ప్రాణాలను ఫణంగా పెట్టి పోరాడి అంగవైకల్యానికి గురైన, జైల్లో శిక్ష అనుభవించిన వారికి తెలంగాణ ప్రభుత్వం సముచిత స్థానం కల్పించి, ఉద్యమకారుల చిరకాల కోరికను నెరవేర్చిందన్నారు.అనంతరం ఉద్యమకారు లు ఒకరికొకరు స్వీట్లు తినిపించుకుంటూ సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారు ల మండల అధ్యక్షుడు శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు ప్రసాద్, ఎనుముల శ్రీనివాస్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీ శ్రీనివాస్ గౌడ్, రవికుమార్, దాసరి రాము, వెంకటయ్య ,ప్రవీణ్ ,శేఖర్ ,గోవర్ధన్ సింగ్ , జంగిలి యాదగిరి, గండికోట రాజు, శ్రీనివాస్,ప్రభాకర్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# తడ్కల్ లో వరి కోతలు ముమ్మరం

**కంగ్టి, మే 16, మన సాక్షి :-**



కంగ్టి మండల వ్యాప్తంగా వరి కోతలు ముమ్మరంగా సాగుతున్నాయి.తడ్కల్ చుట్టుపక్కల గ్రామాల్లో యాసంగి సీజన్లో 818.24 ఎకరాల్లో వరి పంట సాగు చేశారని ఏవో హరీష్ పవర్ అన్నారు. ఇప్పటి వరకు 70 శాతం వరి కోతలు పూర్తయ్యాయి. వరి కోతలు పూర్తి అవగానే నేరుగా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు చేరుస్తున్నారు. వరి కోత యంత్రానికి ( హార్వెస్టర్ ) గంటకు రూ.2 వేలు ఉండగా ప్రస్తుతం రూ.2200 నుంచి 2300 లకు పైగా పెంచారు.

# పేట లో జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవ ర్యాలీ



**నారాయణపేటటౌన్, మే 16 మనసాక్షి :-**

నారాయణపేట జిల్లా కేంద్రంలో శనివారం జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ లక్ష్మీకాంత్ ఆధ్వర్యంలో అవ గాహన ర్యాలీ నిర్వహించారు. స్థానిక ఆర్డీఓ కార్యాల యం ప్రాంగణం నుండి అవగాహన ర్యాలీని జండా ఊపి ప్రారంభించారు.ఈ అవగాహన ర్యాలీ పుర వీధుల గుండా సాగింది. సావర్కర్ చౌరస్తాకు చేరుకొని అక్కడ ప్రోగ్రాం అధికారి డాక్టర్ లక్ష్మీకాంత్ మాట్లాడు తూ డెంగ్యూ వ్యాధి ఎడిస్ ఆడ దోమ వల్ల వ్యాపిస్తుందని అన్నారు. ఈ వ్యాధి యొక్క ముఖ్య లక్షణం చలితో కూడిన జ్వరం ,ఒళ్ళు నొప్పులు, వాంతులు, విరేచనాలు శరీరంపై దద్దుర్లు ఉంటాయని తెలియజేశారు. యూపీఎస్సీ వైద్యాధికారి డాక్టర్ జామ్రాజ్ మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధికి నిర్ధా రణ పరీక్షలకై డెంగ్యూ ఆర్ డి టి కిట్స్ ,ఈ ఎల్ ఐ ఎస్ పద్ధతులు ఉన్నాయని డాక్టర్ ద్వారా చికిత్స పొంది పూర్తి గా నయం చేసుకోవచ్చని తెలిపారు. నారాయణపేట జిల్లా లో గత సంవత్సర ములో 71 కేసులు మాత్రమే నమోదు అయ్యాయని ఈ సంవత్సరము ఇప్పటి వరకు 1 కేసు నమోదు అయిందని తెలిపారు. అదేవిధంగా కోఆర్డినేటర్ విజయ్ కుమార్ మాట్లాడుతు ప్రతి ఒక్కరూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని దోమల ఉత్పత్తిని తొలగించాలని, ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలని, ప్రజలలో అవగాహన కల్పించాలని సూచించారు.కో ఆర్డినేటర్ అశోక్ కుమార్ జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవం పై ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సిబ్బంది తబితా రాణి, శంకర్,హెల్త్ అసిస్టెంట్స్ గోవిందరావు, బాల శేఖర్.ఏఎన్ఎం లు శివ శేషమ్మ, కరుణమ్మ, పుష్ప ,రామేశ్వరి, సరస్వతి,పుష్పలత,యు పి హెచ్ సి ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## జనప్రియ కాలనీలో అభివృద్ధి పనులపై శ్రీకాంత్ పాదయాత్ర

**శేరిలింగంపల్లి 16మే మన సాక్షి**



మియాపూర్ డివిజన్ పరిధిలో మంజూరైన అభివృద్ధి పనులను దశల వారీగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తున్నామని మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ అన్నారు. శనివారం ఆయన జనప్రియ వెస్ట్ సిటీ కాలనీలో ఉన్న పలు సమస్యలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై కాలనీవాసులు కలిసి పాదయాత్ర నిర్వహించారు.సందర్భంగా కాలనీలోని రోడ్లు, డ్రైనేజీ, మంచినీటి సమస్యలను పరిశీలించి అధికారులతో మాట్లాడుతూ చిన్న చిన్న సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. అలాగే పార్క్, కమ్యూనిటీ హాల్ సమస్యలను కూడా పరిశీలించి త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు సందీప్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు కట్టుబడి ఉన్నాం

**శేరిలింగంపల్లి 16 మే మన సాక్షి**



మాదాపూర్ డివిజన్ పరిధిలోని గోకుల్ ప్లాట్స్, మాతృ శ్రీ నగర్ కాలనీలలో రూ.75 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న నూతన యూజీడీ నిర్మాణ పనులకు శనివారం ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ జలమండలి అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారుసందర్భంగా గాంధీ మాట్లాడుతూ కాలనీలలో భూగర్భ డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. గోకుల్ ప్లాట్స్ కాలనీలో రూ.15 లక్షలు, మాతృ శ్రీ నగర్ కాలనీలో రూ.60 లక్షలతో ఉగుడ్ పైప్‌లైన్ నిర్మాణ పనులు చేపడుతున్నట్లు వెల్లడించారు.నిత్యం మురుగు నీరు పొంగిపొర్లుతున్న ప్రాంతాల్లో అత్యవసరంగా పనులు పూర్తి చేస్తామని, ప్రతి కాలనీలో మౌలిక వసతుల అభివృద్ధి, స్వచ్ఛమైన మంచినీటి సరఫరా కల్పనకు కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు. పనులు నాణ్యత ప్రమాణాలతో వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు జీఎం హరిశంకర్, డీజీఎం నరేందర్, మేనేజర్ సలోమన్, నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# 2028లో బీసీలదే అధికారం

**జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్**

**సూర్యాపేట మే 16 మనసాక్షి**



2028 లో బీసీలు తెలంగాణ రాష్ట్రంలో అధికారం చేపట్టడం ఖాయమని, తెలంగాణ గడ్డ బీసీలకు అడ్డాగా మారిందని ఈ సునామీని ఎవరు ఆపలేరని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. జిల్లా కేంద్రంలో శనివారం బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బూర మల్సూర్ గౌడ్ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజ్యాధికారం లక్ష్యంగా బీసీ సమాజంలో రాజకీయ చైతన్యం పెరిగిందని చెప్పారు. పిడికెడు శాతం ఉన్న వారి పాలన ఇంకెన్నాళ్ళని ప్రశ్నించారు. బీసీలు బలమైన శక్తిగా ఎదిగారని ఇక అగ్రకులాల ఆటలు సాగవని 2034 వరకు రేవంత్ రెడ్డి సీఎం గా కొనసాగుతా అంటున్నాడని, బిఆర్ఎస్ లో కూడా సార్ రావాలి ముఖ్యమంత్రి కావాలని ప్రగల్భాలు పలుకుతున్నారని, పదేళ్ల పరిపాలన సరిపోదా అని ఎద్దేవా చేశారు. సింహభాగం ఉన్న బీసీలను పాలకులుగా కాకుండా పాలితులుగా జెండాలు మోసేవారిగా, ఓట్లు వేసే యంత్రాలుగా అణచివేస్తున్నారని ఆక్షేపించారు. జూలై 12న హైదరాబాదులో బీసీల రాజకీయ ప్లీనరీ, ఆగష్టు 7న జాతీయ ఓబిసి సమావేశం, సెప్టెంబర్ లో బీసీల రాజ్యాధికార రథయాత్ర రాష్ట్రవ్యాప్తంగా మూడు నెలలు పల్లె నుంచి పట్టణ వరకు రాజకీయ దామాషా రాజ్యాధికారమే లక్ష్యంగా కొనసాగుతుందని, హైదరాబాదులో డిసెంబర్ లో 10 లక్షల మందితో రాజకీయ యుద్ధభేరిని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలు సత్తా చాటి అగ్రకులాల్లో వణుకు పుట్టించారని అన్నారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బూర మల్సూర్ గౌడ్, బీసీ ఐకాస చైర్మన్ జాజుల లింగం గౌడ్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర జనరల్ సెక్రెటరీ ఉప్పల మధు యాదవ్,బీసీ టీచర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు బెల్లంకొండ రామమూర్తి గౌడ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు చల్లమల్ల నరసింహ, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నిద్ర సంపత్ నాయుడు, బీసీ టీచర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు బెల్లంకొండ సైదులు, ప్రధాన కార్యదర్శి నేరెళ్ల దేవరాజు యాదవ్, అసోసియేటెడ్ అధ్యక్షుడు మామిడి శ్రీనివాస్ యాదవ్, గౌరవ అధ్యక్షుడు పోతురాజు నరసయ్య, జిల్లా కన్వీనర్ సూర్య గౌడ్, రాచకొండ సురేష్ గౌడ్, బైరు విజయకృష్ణ,తండు అంజయ్య, అబ్బ గాని వెంకటయ్య, పిల్లుట్ల శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.

## చెంబకూరు లో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర

**రామసముద్రం మే 16 మనసాక్షి**



అన్నమయ్య జిల్లా ప్రతిఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించనప్పుడే స్వచ్ఛత లక్షం నెరవేరుతుందన్నారు ఎంపిడిఓ లతీఫ్ ఖాన్ స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రం మరియు చెంబకూరు గ్రామ పంచాయతీ, మండలంలోని పలు స్వర్ణ గ్రామ పంచాయతీలలో శనివారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ లతీఫ్ ఖాన్, అన్నపూర్ణ, కృష్ణవేణి మాట్లాడుడుతూ ప్రతిఒక్కరూ పరిశుభ్రత తోపాటు పరిసరాల పరిశుభ్రత పాటించినప్పుడే స్వచ్ఛత లక్ష్యం నెరవేరుతుందన్నారు, దీనికోసం ప్రజలందరూ భాద్యతతో వ్యవహారించాలన్నారు,ప్లాస్టిక్ రహిత రాష్ట్రం గా తీర్చి దిద్దుటలో మనమందరం.కృషి చేస్తూ ఎస్ హెచ్ యువతకు గ్రీన్ ఎంటర్ప్రెనేర్షిప్ పైన అవగాహన,ఎస్ డబ్ల్యూ పి సి ల నిర్వహణ లో ఎస్ హెచ్ జి భాగస్వామ్యం, ఇంటి వద్దే పొడి చెత్త సేకరణ, ప్రతి ఎస్ డబ్ల్యూ పి సి లో వెర్మీ తయారు, సింగల్ యూస్ ప్లాస్టిక్ ,పాత్రలు , దారపు సంచులు వినియోగించు కోవాలని స్వచ్ఛ పథం కార్యక్రమాల గురించి స్థానిక ప్రజలకు క్లుప్తంగా వివరించారు, ఈకార్యక్రమంలో ఎంపీడీఓ లతీఫ్ ఖాన్ , ఎంపిడిఓ 1అన్నపూర్ణ ,డిప్యూటీ ఎంపిడిఓ 2కృష్ణ వేణి,ఏపీ వో మాధవి , పంచాయతీ సెక్రటరీ లు మునస్వామి నాయక్,రెడ్డిశేఖర్, మారెప్ప, పలు గ్రామాల పంచాయతీ సెక్రటరీ వివిధ శాఖల సిబ్బంది, స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రజలు, గ్రీన్ అంబాసిడర్ లు పాల్గొన్నారు.

## శ్రీలక్ష్మి జనార్ధన స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**రామసముద్రం మే 16మనసాక్షి**



అన్నమయ్య జిల్లా మండల కేంద్రం లోని బజారు వీధిలో వెలిసిన శ్రీ లక్ష్మిజనార్ధన స్వామి ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకులు కులశేఖర్ ఆధ్వర్యంలో అనిల్ స్వామి, స్వామి వారికి ప్రీతి మైన శనివారం పర్వదినం రోజున స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం ఉదయం ఆలయశు ద్ధి చేసి శ్రీ లక్ష్మిజనార్ధన స్వామి వారికి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహించి ,పలు రకాల పుష్పాలతో స్వామి వారిని అలంకరణ చేశారు,అధిక సంఖ్యలో భక్తులు వచ్చి స్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. స్వామి వారిని దర్శించుకున్న భక్తులకు అర్చకులు తీర్థప్రసాధాలు అందజేసారు.

## వేతనాలు అందక సతమతమవుతున్న గోపాలమిత్ర డాక్టర్లు

**తుంగతుర్తి మన సాక్షి మే 16.**

తుంగతుర్తి నియోజకవర్గం పరిధిలోని పలు మండలాల్లో గోపాలమిత్ర లకు మూడు నెలల నుండి జీతాలు రాక ఇబ్బందులు అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 30 మంది సేవలు అందిస్తున్నారు ఈ నియోజకవర్గంలో 9 మండలాల్లో సుమారు 30 మంది గోపాల మిత్రులు తమ విధులను నిర్వర్తిస్తున్నారు వీరికి నెలకు కేవలం 11.050 రూపాయలు మాత్రమే వేతనాన్ని ప్రభుత్వం చెల్లిస్తుంది పెరిగిన నిత్యవసర వస్తువుల దృశ్య ఈ తక్కువ జీతంతో కుటుంబాన్ని నెట్టుకు రావడం వీరికి కత్తి మీద సాము లాగా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ డాక్టర్లు ఉదయం ఏడు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఏ గ్రామంలోనైనా పశువులకు ఎలాంటి రోగాలు వచ్చిన వేరే దిక్కు రైతులకు అందుబాటులో పల్లె గ్రామాలలో వీరు లేనిది వారి గుడ్లు, మేకలు, బర్లు రోగాల పాలు వచ్చి నష్టం రైతులకు జరుగుతుందని వారు తెలిపారు కావున ప్రభుత్వం తక్షణమే మా కష్టాలను చూసి జీతాన్ని పెంచాలని అదేవిధంగా ప్రతి నెల మా జీతభత్యాలు ఇచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఏది ఏమైనా అప్పటికి గత కొన్ని సంవత్సరాల నుండి గోపాలమిత్రు లకు జీవిత పద్యాలు లేటుగా ఇవ్వడంతో చాలా ఇబ్బందులతో అప్పుల పాలు అవుతున్నామని వారు మొరపెట్టుకుంటున్నారు తక్షణమే అటు అధికారులు ఇటు ప్రజాప్రతినిధులు మాకు అండగా నిలిచి ఆదుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

## విద్యుత్ షాక్‌తో పాడి గేదె మృతి

**అర్వపల్లి మే 16 మన సాక్షి**



విద్యుత్ షాక్ తో పాడి గేదె మృతి చెందినసంఘటన, మండల పరిధిలోని అడివేముల, లో శనివారం జరిగింది. బాధిత రైతు నిమ్మల కోటి సైదులు తెలిపిన వివరాల ప్రకారం ఉదయం మేత కొరకు బయటికి వెళ్లిన గేదలు ట్రాన్సుర్ పక్కన మేత మేస్చుండగా ఒకసారి కరెంటు సలహార రావడంతో, గేదె మృతి చెందినట్లు తెలిపారు. చనిపోయిన గిరి విలువ 70000 వరకు ఉంటుందని అన్నారు. ప్రభుత్వం స్పందించి ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని కోరారు

## ఉపాధి హామీ కూలీలకు వేసవిలో రక్షణ



**గరిడేపల్లి మే 16 మన సాక్షి**

గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ కూలీలు ఎక్కువగా లబ్ధి పొందుతున్న ఉపాధి హామీ పనులను వేసవికాలంలో చేసేందుకు ప్రభుత్వం అన్నివిధాలుగా, సహాయ సహకారాలు అందజేస్తున్న మనీ కీతవారిగూడెం సర్పంచ్ బొల్లెపల్లి రామనాథం అన్నారు.
శనివారం కీతవారిగూడెం గ్రామంలో ఉపాధి హామీ కూలీలు పనిచేస్తున్న ప్రదేశానికి ఆశా కార్యకర్తలతో వెళ్లి వారి యోగక్షేమ లను అడిగి తెలుసుకున్నారు.
వారికి టెంటు సౌకర్యం, మంచినీటి సౌకర్యం, వడదెబ్బ రక్షణకు ఫస్ట్ ఎయిడ్ బాక్సులు, రక్షణగా కల్పించడం తెలిపారు, ఉదయం 7:00 నుండి పని ప్రారంభిస్తే 12 గంటల వరకు ఇంటికి వెళ్లిపోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వీరస్వామి ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ కార్యదర్శి, ఏఎన్ఎం ఆశా కార్యకర్తలు ఉపాధి హామీ మెట్లు పాల్గొన్నారు.

## బండి భగీరథ ను వెంటనే అరెస్టు చేయాలి.




**గరిడేపల్లి మే 17 మన సాక్షి**

గడ్డిపల్లి గ్రామంలో ప్రగతిశీల మహిళా సంఘం ఆధ్వర్యంలో మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడిన బండి భగీరథను వెంటనే అరెస్టు చేయాలని నిరసన తెలపడం జరిగింది.

ఈ సందర్భంగా ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా నాయకురాళ్లు రామలింగమ్మ గంగారపు సైదమ్మ లు పాల్గొని మాట్లాడుతూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడైన బండి భగీరథ మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడి వారం రోజులు అవుతున్న నేటికీ అతన్ని అరెస్టు చేయకపోవడం దుర్మార్గం అని అన్నారు. ఈ చర్యలతో చట్టం ఉన్నవాడికి చుట్టం అనేది తేటతెల్లమవుతుందని ఆమె తెలియజేశారు. ఆర్థిక బలం, అధికార బలం కలిగిన వారు తప్పు చేస్తే ఒక విధానం సామాన్యులు తప్పు చేస్తే మరొక విధానం అవలంబించడం సరైన విధానం కాదని అన్నారు. దీనికి కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ బాధ్యత వహించాల్సిన అవసరం ఉంటుందని కానీతప్పు చేసిన తన కొడుకుని పోలీసులకు అప్పగించకుండా అధికారాన్ని అడ్డం పెట్టుకుని తప్పించుకు తిరుగుతున్నాడని తెలియజేశారు. అత్యాచారానికి గురైన కుటుంబంపై, కుటుంబ సభ్యులపై అనేక వేధింపులకు గురిచేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం గ్రామ నాయకురాళ్లు నాగమణి, సుశీల, వెంకటమ్మ,ఎల్లమ్మ, ఇందిరా,యల్లమ్మ, హసిత, ఎల్లమ్మ, వెంకటమ్మ, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం ఎగుమతుల లో వేగం పెంచిన ప్రభుత్వం

**అర్వపల్లి మే 16 మన సాక్షి**



యాసంగి సీజన్ లో, రైతులు పండించిన పంటలను ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకు కొనుగోలు చేస్తామని రైతులు ఎవరు కూడా ఇబ్బంది పడకూడదని మండల తాసిల్దార్ భాషాపాక శ్రీకాంత్ అన్నారు.
శనివారం మండల కేంద్రంలోని కొనుగోలు కేంద్రాలని పరిశీలించి మాట్లాడారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం ప్రతిరోజు కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేస్తున్నామనిఅన్నారు. లారీల ఎగుమతి దిగుమతి, మిల్లుల యజమానుల పనితీరును పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. వరం పది రోజులలో కొనుగోలు పూర్తిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ధాన్యం కొనుగోలు నిర్వాహకులు రైతులు పాల్గొన్నారు.

## గ్రామ సమగ్రాభివృద్ధికి సహకరించాలి

**నడిగూడెం మే 17,మన సాక్షి :**



గ్రామ సమగ్రాభివృద్ధికి గ్రామస్తు లందరూ సహకారం అందించాలని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ కోరారు. శనివారం నడిగూడెం గ్రామ పంచాయతీ కార్యాల యంలో జరిగిన పాలకవర్గ సమావేశంలో మాట్లాడుతూ గ్రామంలో మంచినీటి సౌకర్యం, పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టామని గ్రామ అభివృద్ధి చేయటకు ప్రణాళిక బద్ధంగా వ ు ం ద ు కె ళ్ ్తు న్నా వ ు ని తెలిపారు.సమావేశంలో ఉపసర్పంచ్ ఎలుగూరి నాగరాజు, పంచాయతీ కార్యదర్శి యలక ఉమారాణి, వార్డు సభ్యులు దున్నా శ్రీకాంత్,దున్నా లింగయ్య,దున్నా మనీషా ప్రదీఫ్,పోలేబోయిన విజయ నాగరాజు,,గుండు మహేందర్ ప్రసాద్,కాసాని మాధవి గోపీనాథ్, పాల్గొన్నారు.

## మోడీ దిష్టి బొమ్మ దగ్ధం.

**సూర్యాపేట మే 16 మనసాక్షి**




పెంచిన పెట్రోల్,డీజిల్, గ్యాస్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ(ఎం.ఎల్)మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ దగ్గర మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం. ఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ మాట్లాడుతూ ఇరాన్, ఇజ్రాయిల్, అమెరికా యుద్ధం సాకు చూపుతూ పెట్రోల్,డీజిల్ గ్యాస్ ధరలను పెంచి సామాన్యులపై పెనుభారం మోపుతున్నారని అన్నారు.ఐదు రాష్ట్రాల ఎన్నికలకు ముందు పెట్రోల్, గ్యాస్,డీజిల్ ధరలు పెరగవని ప్రజల్ని మోసం చేసి, నమ్మించి ఎలక్షన్లు అయిపోగానే పెట్రోల్, డీజిల్ పై మూడు రూపాయలు, సిఎన్జి గ్యాస్ పై రెండు రూపాయలు, కమర్షియల్ గ్యాస్ పై 930 రూపాయలు, వంటగ్యాస్ పై వంద రూపాయలు పెంచుతూ సామాన్యులపై పెను భారం మోపారు అన్నారు. సంపన్నులకు,కార్పోరేట్ వర్గాలకు 70 శాతం ఆయిల్,గ్యాస్ ను కేటాయిస్తూ మిగతా వారికి 30% కేటాయించి గ్యాస్,పెట్రోల్,డీజిల్ ధరలు పెంచి సామాన్యులకు పెనుబారంగా మార్చారు అన్నారు. దేశంలోని సంపన్నులు, కార్పోరేట్ వర్గాలపైన అధిక పన్నులు విధించి, నల్లధనం బయటికి తెచ్చి దేశం యొక్క ఆర్థిక భారాన్ని కాపాడవచ్చు అన్నారు. ఇదే సంపన్నులు,కార్పొరేట్ వర్గాలు వెయ్యిల కోట్లు బ్యాంకుల్లో బకాయిలు ఎగ్గొట్టి పన్నులు కట్టకుండా ప్రభుత్వాలను మోసం చేస్తుంటే పట్టించుకోకుండా వారికి అండగా నిలబడుతూ, దేశ సంపదను దోచిపెడుతున్నారు అన్నారు. దేశ ప్రజలను మోసం చేస్తూ సామాన్యుల పైన పెనుబారం మోపేలా పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను పెంచి నిత్యవసర వస్తువుల ధరలు పెరగడానికి కారణం అవుతున్నారు.కాబట్టి ప్రజలందరూ పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు తగ్గించే వరకు పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు కారింగుల వెంకన్న, పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు చంద్రకళ, కొత్తపల్లి రేణుక, పిడిఎస్యు మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర అఖిల్ కుమార్, పార్టీ పట్టణ కార్యదర్శి గులాం హుస్సేన్,నాయకులు శేషగిరి,వీరబాబు, పిఓడబ్ల్యు జిల్లా సహాయ కార్యదర్శి సంతోషిమాత, కోశాధికారి జయమ్మ, పద్మ, ఎల్లమ్మ,గౌరమ్మ,రేణుక, జానయ్య, నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలకు వేసవిలో రక్షణ



**అర్వపల్లి మే 16 మన సాక్షి**

గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ కూలీలు ఎక్కువగా లబ్ధి పొందుతున్న ఉపాధి హామీ పనులను వేసవికాలంలో చేసేందుకు ప్రభుత్వం అన్నివిధాలుగా, సహాయ సహకారాలు అందజేస్తున్న మనీ జాజిరెడ్డిగూడెం సర్పంచ్, బింగి కృష్ణమూర్తి అన్నారు. శనివారం జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలో ఉపాధి హామీ కూలీలు పనిచేస్తున్న ప్రదేశానికి ఆశా కార్యకర్తలతో వెళ్లి వారి యోగక్షేమ లను అడిగి తెలుసుకున్నారు. వారికి టెంటు సౌకర్యం, మంచినీటి సౌకర్యం, వడదెబ్బ రక్షణకు ఫస్ట్ ఎయిడ్ బాక్సులు, రక్షణగా కల్పించడం తెలిపారు, ఉదయం 7:00 నుండి పని ప్రారంభిస్తే 12 గంటల వరకు ఇంటికి వెళ్లిపోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ దీపిక, కార్యదర్శి అశోక్, ఏఎన్ఎం సైదమ్మ శకుంతల, ఆశా కార్యకర్తలు నాగమ్మ సైదమ్మ పద్మ ఉపాధి హామీ మెట్లు రవి ప్రసాద్ రమేష్ వీరేష్ సతీష్ సురేష్ రాంబాబు పాల్గొన్నారు.

# జాతీయ డెంగ్యూ దినోత్సవం ర్యాలీ

**అనంతగిరి మే 16 మన సాక్షి**



డాక్టర్ ఫిరోజ్వైద్యాధికారి, అనంతగిరి జాతీయ డెంగ్యూ దినోత్సవం పురస్కరించుకొని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అనంతగిరి ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది. వైద్యాధికారి డాక్టర్ ఫిరోజ్ మాట్లాడుతూ ఒక్క దోమ అనేక ప్రమాదాలు అనే నినాదంతో ప్రజలలో అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. దోమ కొట్టకుండా దోమ పుట్టకుండా చూసుకోవాలన్నారు డెంగ్యూ వ్యాధిన ఏడీస్ ఈజిప్ట్ దోమ కాటు వలన వస్తుందని దోమ మన ఇంటి లోపల ఉండే పూల కుండీలు కూలర్లు మంచినీటి తొట్లు కొబ్బరి బోండాలు నిల్వ ఉన్న మంచినీటిలో పరిసరాలలో నీటిలో స్థావరం ఏర్పాటు చేసుకొని జబ్బు బారిన పడిన వ్యక్తి నుండి వాహకాన్ని మోసుకొచ్చి కుట్టడం వలన వస్తుందని తెలిపారు. ఇంటి పరిసరాలలో వారానికి ఒక సారి నీరు నిల్వ లేకుండా డ్రై డే పాటించాలని, దోమలు పెరగకుండా నియంత్రించాలని కోరారు. కిటికీలకు జాలిలు బిగించాలని, దోమ తెరలు వాడాలని,తగు జాగ్రత్తలు తీసువాలని సూచించారు.ఎవరికైనా జ్వరం బారిన పడినట్లయిఅతే ఆరోగ్య సిబ్బంది లేదా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో రక్త పరీక్షలు నిర్వహించుకుని నిర్ధారణ అయితే మందులు వాడాలని కోరారు. ఈ కార్యక్రమం లో హెచ్ఈఓ ఉపేందర్, సూపర్వైజర్ ఉమామహేశ్వరి , యాతాకుల మదుబాబు మరియుఆరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# గరిడేపల్లిలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు ప్రత్యేక చర్యలు

**గరిడేపల్లి మే 17 మన సాక్షి**



గరిడేపల్లి నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ బి . శ్రీకాంత్ గౌడ్ వచ్చిన నాలుగు రోజులకే తన మార్క్ చూపిస్తున్నారు. మండల కేంద్రంలోని ట్రాఫిక్ సమస్యలను గుర్తించేందుకు ఆయన స్వయం మెయిన్ సెంటర్ నుంచి కల్మ ల్ చెరువు వరకు నడుచుకుంటూ పరిశీలించారు. రోడ్లపై వ్యాపారాల విస్తరణ, ఎక్కడపడితే అక్కడ వాహనాల పార్కింగ్ వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గమనించారు. పార్కింగ్కు కేటాయించిన హద్దులు దాటి రోడ్డుపై వ్యాపారాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వ్యాపారులకు హెచ్చరించారు. ట్రాఫిక్ అంతరాయం లేకుండా ప్రజలకు సౌకర్యవంతమైన రవాణా కల్పించేందుకు చర్యలు చేపడుతున్న ఎస్ఐ బి. శ్రీకాంత్ గౌడ్ స్థానికులుఅభినందిస్తున్నారు.

# ఎన్యుమరేటర్ కు 180 గణన గృహాలను మాత్రమే కేటాయించాలి

**సూర్యాపేట మే 16 మనసాక్షి**



మండు వేసవిలో జనాభా గణనలో పాల్గొంటున్న ఉపాధ్యాయులపై అదనపు భారం మోపడం సరి కాదని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి రేపాక లింగయ్య అన్నారు. శనివారం డిటిఎఫ్ సూర్యాపేట జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు షేక్ ఉమర్ అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఒక్కొక్క ఎన్యూమరేటర్ కు 250 నుండి 300 గణన గృహాలు కూడా కేటాయించారు అన్నారు.ఇది ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధం అని వేసవి తాపం ఒక వైపు, నెట్ లేక మరొకవైపు, ఇంటి మనిషి దొరకక ఇంకోవైపు ఒక ఇంటికి రెండు మూడు సార్లు తిరగవలసి ఉంటుందని అన్నారు. అదనంగా ఉన్న గణన గృహాలను రిజర్వు లో ఉన్న ఉపాధ్యాయులకు కేటాయించాలి అన్నారు.నీట్ పేపర్ లీకేజిని కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా పరిగణించాలని నిందితులను కఠినంగా శిక్షించాలి అన్నారు. పిల్లల భవిష్యత్ ను అంధకారంలోకి నెట్టవద్దు అన్నారు. బండి సాయి భగీరథ్ పై పోక్సో కేసు నమోదు అయినందున చట్టప్రకారం అతనిని శిక్షించాలి అన్నారు. చట్టం అందరికి సమానమే అని ప్రజలకు నమ్మకం కలిగించాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు బి దేవేందర్, ఏ గణిత, ఏ రాంసింగ్, జిల్లా కార్యదర్శులు పి కోటయ్య, ఎం డి సాహెబ్ అలీ, ఫజల్ ఆబ్ ఖాన్, ఆర్ నాగయ్య, రాష్ట్ర కౌన్సిలర్లు బి క్రాంతికుమార్,ఎం నాగన్న, డి సుజాత, ఎన్ వెంకన్న, ఎల్ గోపయ్య, కె శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మారోజు వీరన్న వర్ధంతి



**తుంగతుర్తి మన సాక్షి మే 16.**

తుంగతుర్తి మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామం వద్ద బహుజన ఐక్య ఉద్యమనేత కులవర్గ పోరాట సిద్ధాంతకర్త సామాజిక తెలంగాణ రూపకర్త కామ్రేడ్ మారోజు వీరన్న 27వ వర్ధంతి సందర్భంగా ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ తాడోజు వాణి శ్రీకాంత్ రాజు ఆదేశాల మేరకు ఫౌండేషన్ రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీధర్ సూర్యాపేట జిల్లా మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ ఆధ్వర్యంలో వారు మాట్లాడుతూ మన తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ ఉద్యమాన్ని విప్లవ నాయకులతో పలు పార్టీల సంఘాలతో ఐక్యంగా విద్యార్థి సంఘాలు ఉద్యోగ సంఘాలు పలు మహిళా సంఘాలతో ఏకమై ఉద్యమాన్ని ఉవ్వెత్తున లేపి నీళ్లు నిధుల కోసం ఎంతో సాహసంగా రాష్ట్ర నాయకులకు తెలియపరచినప్పటికీ మన రాష్ట్రానికి చాలా అన్యాయం జరిగిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా మన పిల్లలకు ఉద్యోగాలు కూడా రాష్ట్రం ఏర్పడితే వస్తున్నాయని విడిపోయినప్పటికీ ఆనాటి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ ప్రజలకు మాటలతో గారేడు చేశాడే తప్ప ఏమీ చేయలేదని దుయపడ్డారు. ఇప్పటికైనా చదువుకున్న విజ్ఞానవంతులకు ఉద్యోగాలు ఇచ్చి ఆదుకోవాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సుప్రభాత జిల్లా మైనార్టీ అధ్యక్షుడు షేక్ సయ్యద్ ముద్రల మండల పార్టీ అధ్యక్షుడు తునికి బద్రి గౌడ్ గ్రామ శాఖ అధ్యక్షులు ఇల్లెందుల వెంకన్న దంతాలపల్లి మండల అధ్యక్షుడు ఐలయ్య యాదవ్ పలువురు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులు చేతి వృత్తుల పట్ల అభిరుచి పెంపొందించుకోవాలి








**నల్లగొండ, మే 16,మనసాక్షి**

ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాల ను పురస్కరించుకొని శనివారం నల్గొండ జిల్లా కేంద్రంలోని డైట్ కళాశాల ఆవరణలో విద్యా శాఖ ఆధ్వర్యంలో ఆర్ట్స్, క్రాఫ్ట్ ,కల్చర్ పై నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమానికి, కలెక్టర్ చంద్రశేఖర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని, విద్యకు సంబంధించి అనేక పథకాలను తీసుకు వస్తున్నదని, విద్యార్థులకు యూనిఫామ్స్, మధ్యాహ్న భోజనం, హాస్టల్ విద్యార్థులకు కాస్మోటిక్ చార్జీలు, డైట్ చార్జీలు, మెనూను పెంచడం జరిగిందని, అన్ని సంక్షేమ హాస్టల్లో విద్యార్థులకు కామన్ మేనూను తీసుకురావచ్చి విద్యార్థుల పౌష్టికాహారాన్ని పెంపొందించేందుకు దృష్టి కేంద్రీకరించి నాణ్యమైన భోజనాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. అంతేకాక ఇటీవల ప్రభుత్వం కొత్త పథకాలను ప్రకటించిందని, వచ్చే విద్యా సంవత్సరం జూన్ లో ప్రారంభమైన తర్వాత పాఠశాల విద్యార్థులకు అల్పాహారాన్ని అందించనున్నట్లు ప్రకటించిందని చెప్పారు .అంతేకాక ప్రతి నియోజకవర్గంలో ఒకే చోట 2500 మంది విద్యార్థులు చదువుకునే విధంగా 200 కోట్ల రూపాయలు వెచ్చించి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను నిర్మిస్తున్నదని, ఈ పాఠశాలల్లో 5వ తరగతి నుండి 12వ తరగతి వరకు విద్యార్థులు చదువుకోవచ్చని, చదువుతోపాటు, క్రీడలు, ఇతర అన్ని రకాల నైపుణ్యాలు అభివృద్ధి పరుచుకునేందుకు ఈ స్కూళ్లను నిర్మిస్తున్నట్లు చెప్పారు. పిల్లలను తీర్చిదిద్దడంలో తల్లులకు పట్టుదల ఎక్కువగా ఉంటుందని అన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుండి విద్యార్థులను పాఠశాలలకు తీసుకువెళ్లే ముందు తల్లిదండ్రులతో పాటు, పిల్లలు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, అలాగే పాఠశాల యాజమాన్యాలు స్కూల్ జోన్లను ఏర్పాటు చేసి రోడ్డు భద్రత నియమాలుపాటించాలని, రాష్ట్రప్రభుత్వం రోడ్డు భద్రతపై అలైవ్ అరైవ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందని, చిన్నప్పటి నుండే రోడ్డు భద్రతపై పిల్లలకు అలవాటు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. నల్గొండ జిల్లాలో విద్యకు అత్యంత ప్రాధాన్యత ఉందని, రాష్ట్రంలో ఎక్కడికి వెళ్లినా జిల్లాకు సంబంధించిన విద్యార్థులు వివిధ రకాల హోదాలలో ఉండటం గమనించాలని ,ఈ గొప్పతనం తల్లులకు దక్కుతుందని అన్నారు.

జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, జిల్లా సైన్స్ అధికారి, ఎంఈవోలు, ఉపాధ్యాయులు, తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

# 12 గంటల్లోపే ధాన్యం అన్ లోడింగ్ కావాలి

## నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట మే 16 మనసాక్షి**



జిల్లాలో ధాన్యం సేకరణ ప్రక్రియను మరింత వేగవంతం చేసి, నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా, డివిజన్ స్థాయి, మండల స్థాయి అధికారులతో ధాన్యం సేకరణపై వేబెక్ష్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. అధికారులు అందరూ సమన్వయంతో పనిచేసి పెద్ద ఎత్తున ధాన్యం కొనుగోలు చేయాలని పిలుపునిచ్చారు.

కొన్ని అనివార్య కారణాల వల్ల ప్రస్తుతం అనుకున్న స్థాయిలో ధాన్యం సేకరణ జరగడం లేదని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రారంభంలో రోజుకు 5 వేల నుండి 10 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించినట్లు తెలిపిన ఆయన.. ఇకపై ఆ వేగాన్ని పెంచి రోజుకు 15 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని, ఇందుకోసం ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు సమయానికి లారీలు రావడం లేదని, వచ్చిన లారీలను కూడా సెంటర్ ఇంచార్జ్ లు కొన్ని నిర్దిష్ట మిల్లులకు మాత్రమే ఎక్కువగా పంపిస్తున్నారని అభ్యంతరం వ్యక్తం చేశారు. దీనివల్ల మిల్లుల వద్ద లారీలు గంటల తరబడి నిలిచిపోతున్నా యన్నారు. మండల తహశీల్దార్లు ప్రత్యేక బాధ్యత తీసుకొని, మిల్లుల వద్ద ఎక్కువ లారీలు నిలిచిపోయిన చోట త్వరితగతిన అన్ లోడింగ్ ప్రక్రియ జరిగేలా చూడాలి. అదే విధంగా మిల్లుకు చేరుకున్న లారీలు 12 గంటల లోపు అన్ లోడింగ్ పూర్తి చేయాలని, ఒకవేళ 12 గంటల లోపు అన్ లోడింగ్ ప్రారంభం కాకపోతే, వెంటనే ఆ లారీలను ప్రత్యామ్నాయ అన్ లోడింగ్ పాయింట్లకు మళ్లించాలని సూచించారు. కొనుగోలు కేంద్రం నుండి లారీలో ధాన్యం లోడింగ్ పూర్తి చేసి, 3 గంటల లోపు మిల్లుకు తరలించాలన్నారు. ఏ మిల్లుకు ఎన్ని వాహనాలు వెళ్తున్నాయి, ఎంత అన్ లోడింగ్ జరిగింది అనే రిపోర్టుతో పాటు, కొనుగోలు కేంద్రాలకు ఎన్ని లారీలు వస్తున్నాయనే పూర్తి వివరాలను రోజువారీగా ప్రతిపాదనలు సమర్పించాలని తెలిపారు. కొన్ని ప్రాంతాలలో హమాలీల కొరత ఉన్నట్లు తన దృష్టికి వచ్చిందని, దాన్యం లోడింగ్, అన్ లోడింగ్ పనులకు ఎలాంటి ఆటంకం కలగకుండా ఉండేందుకు మూడు షిఫ్టులలో హమాలీలు పనిచేసేలా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. విధుల్లో ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే లేదా నిబంధనలు ఉల్లంఘిస్తే వారిపై కఠినమైన శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ హెచ్చరించారు.

కార్యక్రమం లో అదనపు కలెక్టర్ బి. హరి సింగ్, డిఆర్డిఓ పిడి సన్యాసయ్య, డిఎస్ఓ మోహనబాబు, డిసిఓ ప్రవీణ్ కుమార్, డిఎం సివిల్ సప్లయస్ శ్రీధర్ రెడ్డి, డిఎంఓ నాగేశ్వర శర్మ, ఎఎస్ఓ శ్రీనివాస్ రెడ్డి, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు



# బండి భగీరద్‌ను అరెస్టు చేయాలి

**గరిడేపల్లి మే 17 మన సాక్షి**

మైనర్ అమ్మాయి పై లైంగిక దాడికి పాల్పడిన బండి సంజయ్ కొడుకు బండి భగిరద్ ను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలి అని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి యాకుబ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు శనివారం మండల పరిధిలోని అబ్బీ రెడ్డి గూడెం గ్రామం లో బండి భగీరద్ ను అరెస్ట్ చెయ్యాలని కోరుతూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గ్రామ పంచాయితీ ముందు ఆందోళన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ కేంద్ర సహాయ మంత్రి కొడుకే ఇలాటి పనులకు పాల్పడితే మిగతా వారి సంగతి ఏంటని పోలీస్ న్యాయ వ్యవస్థ పై తనకు నమ్మకం ఉందని తక్షణమే బాధిత కుటుంబానికి న్యాయం జరగెల చర్యలు తీసుకోవాలని అన్నారు బండి సంజయ్ వెంటనే మంత్రి పదవి నుండి భర్తరఫ్ చెయ్యాలని కోరారు అను నిత్యం హిందూ ముస్లిం ముసుగులో చిల్లర రాజకీయాలు చేసే బండి సంజయ్ సమాజానికి ఇప్పుడు ఎం జవాబు చెప్తారని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ నంద్యాల జానకమ్మ పిచ్చి రెడ్డి నిమ్మల మౌనిక జి లింగమ్మ ఎస్ కే అహ్మద్వి పాపమ్మ ఎస్.కె రజియా ఆదిలక్ష్మి చంద్రకళ పందిరి వీరారెడ్డి వీరస్వామి రాఘవరెడ్డి మాజీ ఉపసర్పంచ్ సెంటర్ లక్ష్మి బాలయ్య పిచ్చిరెడ్డి ఝాన్సీ .రామ లింగమ్మ. నంద్యాల గోవర్ధన. చిలకల తిరుపమ్మ చిలకల ఠాగూర్ గోల రమేష్ తక్కినపల్లి శైలజ పాల్గొన్నారు.

# నూతన ఎస్ఐకి సన్మానం

**గరిడేపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు త్రిపురం అంజిరెడ్డి**

**, గరిడేపల్లి మే 17మనసాక్షి**



గరిడేపల్లి పోలీస్ స్టేషన్ నూతన సబ్ ఇన్ స్పెక్టర్ (ఎస్ఐ) గా బాధ్యతలు చేపట్టిన శ్రీకాంత్ గౌడ్ ని శనివారం గరిడేపల్లి గరిడేపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు త్రిపురం అంజన్ రెడ్డి కోనాయిగూడెం సర్పంచ్ కందుల మంగమ్మ కోటిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో ఆయనకు పూలమాల వేసి, శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం అంజిరెడ్డి మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు, ప్రజల సమస్యల పరిష్కారానికి నూతన ఎస్ఐ పూర్తి సహకారం అందించాలని కోరారు. ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడంలో ఎల్లప్పుడూ ముందుండాలని పోలీసు యంత్రాంగానికి, ప్రజలకు మధ్య వారధిలా చేయాలనివారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వార్డ్ నెంబర్ కేతిరెడ్డి చెన్నారెడ్డి కర్ణ ప్రతాపరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు

# పెంచిన డీజిల్, పెట్రోల్, గ్యాస్ ధరలు తగ్గించాలి.శ్రీ




**చింతపల్లి. మే 16 మనసాక్షి..**

కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని సిపిఐ రాష్ట్ర పార్టీ పిలుపులో భాగంగా చింతపల్లి మండల కేంద్రంలో సిపిఐ మండల పార్టీ ఆధ్వర్యంలో ఎక్స్ రోడ్ పై భారీ ధర్నా నిరసన ర్యాలీ చేపట్టారు.. అనంతరం ర్యాలీగా వెళ్లి తాసిల్దార్ విజయలక్ష్మి కి వినతి పత్రం అందజేశారు. జరిగింది.ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి పోలె.వెంకటయ్య మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పెట్రోల్, డీజిల్, గ్యాస్ పై విపరీతంగా ధరలు పెంచుతూ పేద సామాన్య ప్రజల ప్రజానీకానికి భారాన్ని మోపుతూ తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి జరిగే ఎన్నికలలో మేము పెట్రోల్ డీజిల్ పై ఎటువంటి ధరలు పెంచమని అబద్ధాల ప్రచారం చేస్తూ ప్రజలను నమ్మిస్తూ ఎన్నికల అయిపోయిన వెంటనే రేట్లు పెంచుతూ మోసం చేస్తున్నారు అని ఆవేదనక పరిచారు. పెంచిన ధరలను కేంద్ర ప్రభుత్వం వెంటనే .తగ్గించాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పోలె వెంకటయ్య సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఉజ్జిని అంజలిరావు ,మండల కార్యవర్గ సభ్యులు వేముల బుచ్చయ్య, ఎస్కే శంషుద్దీన్,మండల యువజన నాయకులు మిడిదొడ్డి రామకృష్ణ, గండిపల్లి జితేంద్ర, వివిధ గ్రామాల గ్రామ శాఖ కార్యదర్శిలు పి. కే మల్లేపల్లి అయితపాక సైదులు, సహాయ కార్యదర్శి గనిపల్లి జితేంద్ర, వర్కల వింజమూరు,నరసింహ వింజమూర్,యాచారం శ్రీశైలం, కురుమేడు కురుమేడి కృష్ణయ్య, గడియ గౌరారం బాల మల్లేష్,సహాయ కకార్యదర్శి ఈద కుష్టోపరు, రోటిగాడు తండా ఇస్లావత్ పాప, ముద్ధం దశరథం, విరాట్ నగర్ పోలోటి బ్రహ్మచారి,తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వైద్య సేవలు అందించడం డాక్టర్ బాధ్యత

తుంగతుర్తి మన సాక్షి మే 16.



తుంగతుర్తి మండల పరిధిలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో రోగులపట్ల వైద్య సిబ్బంది మానవత్వంతో ఆదరిస్తూ ఓర్పుతో మెరుగైన వైద్య సేవలు అందించడం ప్రతి వైద్య సిబ్బంది బాధ్యతని జూనియర్ కోర్టు సివిల్ జడ్జి గౌస్ పాషా మాట్లాడుతూ తుంగతుర్తి మండలం లోని న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సులో పాల్గొని మాట్లాడారు వైద్య సేవల కోసం వచ్చే రోగులకు ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన సలహాలు సూచనలు వారికి వివరించారు. రోగుల యొక్క వివరాలను గోప్యంగా ఉంచాలని వారి యొక్క మానవ విలువలకు భంగం కలిగించే విధంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు వైద్య సేవలు అందించే సమయంలో ఎవరైనా విధులకు పాఠం కలిగిస్తే చట్టాలు ఉన్నాయని అవి వైద్య సిబ్బందికి ఎలాంటి సమస్యలు ఎదురైన తమ దృష్టికి వస్తే పరిష్కరిస్తామని ఆయన తెలిపారు చట్ట ప్రకారం మీరు ముందుకు వెళ్లాలని మీకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మేము రక్షణ ఇస్తామని పోలీస్ శాఖ ద్వారా మీకు ఎల్లవేళలా కృషి అందుతుందని అదేవిధంగా న్యాయవ్యవస్థ కూడా మీకు అందుబాటులో చట్టాలను సెక్షన్లను ఏ విధంగా మీరు అర్థం చేసుకునే విధంగా ప్రజలకు కూడా అర్థమయ్యే రీతిలో పలు సెక్షన్ల కేసులను కూడా మేము మీ హాస్పిటల్ ఆవరణలో ప్రజలకు అర్థమయ్యే రీతిలో ఒక బోర్డును పెడతామని ఆయన వారికి సలహా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఇన్చార్జి డాక్టర్ నిర్మల్ కుమార్ హెడ్నర్సులు నాగమణి శ్వేత పలువురు నర్సులు నాగారం సిఐ ఎస్ఐ క్రాంతి కుమార్ జూనియర్ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు అనపర్తి జ్ఞాన సుందర్ కారంగుల వెంకటేశ్వర్లు తాళ్లపల్లి సత్యనారాయణ పలువురు న్యాయ వాదులు.హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు

# మారోజు వీరన్న ఆశయం...
# టిఆర్ పితోనే సాధ్యం



**బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీల చేతికి రాజాధికారం**

**ఎమ్మెల్సీ టిఆర్పి రాష్ట్ర అధ్యక్షుడు తీన్మార్ మల్లన్న**

సూర్యాపేట మే 16 మనసాక్షి

బడుగు,బలహీన వర్గాలకు వ్యతిరేకంగా పనిచేసిన అగ్రవర్ణ కులాలకు పోరాడిన గొప్ప నాయకుడు మారోజు వీరన్న అదే కొనసాగింపుగా నేడు అగ్రవర్ణాలకు వ్యతిరేకంగా బడుగుల అభ్యున్నతే ధ్యేయంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ పుట్టిందని ఆ పార్టీ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు. శనివారం రాత్రి జిల్లా కేంద్రంలో గల గాంధీ పార్క్ లో బహుజన సామాజిక వేత్త ,తెలంగాణ అస్తిత్వ పోరాటం యోధుడు మారోజు వీరన్న 27 వర్ధంతి సభ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ... బీసీ ఎస్టీ, ఎస్టీ బహుజనల రాజ్యాధికారం కోసం ఆనాడే ఈ ప్రాంత గడ్డ ఇదే స్థలంలో మారోజు వీరన్న గర్జించిన తీరని గుర్తు చేశారు. దీనిని జీవించుకోలేని ఆనాటి చంద్రబాబు టీడీపీ ప్రభుత్వం మారోజు వీరన్నను హైదరాబాద్ తన నివాసం నుండి కరీంనగర్ సిరిసిల్ల ప్రాంత అడవుల్లో బూటకపు ఎన్కౌంటర్ చేసిందని 1997లో వీర మరణం పొందారు. అని స్పష్టం చేశారు. మారోజు వీరన్న స్ఫూర్తితో ఎందరో తెలంగాణ బహుజన రాజ్యం ఏర్పాటు కోసం ఎంతోమంది తన ప్రాణాలు పణంగా పెట్టి అమరులయ్యారని అమరవీరులకు విప్లవ జోహార్లు అమర వీరుల కుటుంబాలను తెలంగాణ రాజ్యాధికార పార్టీ ప్రభుత్వంలో సముచిత స్థానం కల్పించి కడుపున పెట్టి చూసుకుంటామని మల్లన్న హామీ ఇచ్చారు.రాష్ట్రశీలో నేడు అగ్ర వర్ణాల ఆధిపత్యం ఇంకా కొనసాగుతూనే ఉంది దీనికి చరమగీతం పాడే రోజు 2028 అని సూర్యపేట శాసన సభ్యునిగా వట్టె జానయ్యని గెలిపించుకోవాలని మల్లన్న పిలుపునిచ్చారు.



రాష్ట్రంలో మనమెంతో మన వాటా అంతే అని తేల్చి చెప్పారు.ఒక్కక్క నియోజక వర్గంలో 70 నుండి 80 ఉన్న మన ఎస్సీ,ఎస్టీ, బీసీ,మైనారిటీలు ఉన్నప్పటికీ అధికారం వాళ్ళకి అప్పచెప్పి వారి చేతుల్లోనే 70 ఏళ్లుగా బ్రతకాల్సిన పరిస్థితి ఏర్పడ్డఅందుకోసం నాడు మారోజు వీరన్న కలలు కన్న కులం,వర్గం, లింగబేదం లేని సమాజాన్ని మనం నిర్మించుకుందామని పిలుపునిచ్చారు. ముఖ్యంగా బహుజనులు అధికారం కొస్తే బీసీ యువత అన్ని రంగాల్లో ముందుంటుందని.. వారి ఉజ్వల భవిష్యత్తుకు పునాది వేసే ఎందుకే నా ఈ బహుజన రాజ్యాధికార పోరాటమని మల్లన్న తేల్చి చెప్పారు.

అగ్రవర్ణాల దోపిడిని తిప్పి కొట్టాలి

తెలంగాణ రాష్ట్రంలో ఎనిమిది శాతం కూడా లేని రెడ్డి వెలుమలు రాజ్యాధికారాన్ని చేజిక్కించుకొని 70 ఏళ్లుగా బీసీలను అన్ని రంగాల్లో అనగా తొక్కుతున్నారని తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టే జానయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి అగ్రకుల దొంగల ప్రలోభాలకు బడుగు బలహీన వర్గాల ప్రజలు తలగకుండా అంబేద్కర్ ఆశించిన విధంగా ఓట్లతోనే సమాధానం చెప్పి తెలంగాణలో బహుజన బిడ్డలు ఆశించిన విధంగా సామాజిక రాజ్యాధికారం తేవాలని పిలుపునిచ్చారు.అమరవీరుల కుటుంబాలకు సన్మానంతెలంగాణ సంక్షేమం బహుజన రాజ్యం కోసం మారోజు వీరన్న పిలుపుతో పోరాటానికి నడుము బిగించి నాటి ప్రభుత్వ పాలనలో అమరులైన బహుజనుల బిడ్డల కోల్పోయిన అమరవీల కుటుంబ సభ్యులను సభలో ఘనంగా శాలువాతో సత్కరించి పాదాభివందనం చేశారు.ఈ కార్యక్రమంలోపార్టీ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పటేల్ వనజ,రాష్ట్ర నాయకులు దండ రాజన్న,మాదం రజనీ కుమార్,ఓదెలు యాదవ్, బెల్లంకొండ నీరజ్ గౌడ్,కొమ్ముల ప్రవీణ్ రాజ్,జిల్లా అధ్యక్షులు మామిడి అంజయ్య,మైనారిటీ అధ్యక్షులు మీర్ అక్బర్,పట్టణ అద్యక్షులు కుంభం నాగరాజు, నేలచర్ల మధు,బొల్లె సైదులు, ఏషబోయిన మల్లేష్ యాదవ్, వీరన్న , శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## టియుడబ్ల్యూజే-ఐజేయు సభ్యత్వ నమోదుకు విశేష స్పందన



సూర్యాపేట మే 16 మనసాక్షి

జర్నలిస్టుల భద్రత, గుర్తింపు, వృత్తిపరమైన రక్షణ కోసం టియుడబ్ల్యూజే-ఐజేయు సంఘం జర్నలిస్టుల పక్షాన బలంగా నిలబడే ఏకైక సంఘం అని టీయూడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు చలసాని శ్రీనివాసరావుఅన్నారు.

తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ - ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (టియుడబ్ల్యూజే-ఐజేయు) ఆధ్వర్యంలో శనివారం మోతే, ఆత్మకూర్ (ఎస్) మండల కేంద్రంలో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమానికిఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు.

సూర్యాపేట జిల్లాలో సభ్యత్వ నమోదుకు విశేష స్పందన వచ్చిందని,

గ్రామీణ, మండల స్థాయిలో పనిచేసే జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం సంఘం నిరంతరం కృషి చేస్తోందన్నారు.

మండల స్థాయి నుంచే సంఘాన్ని బలోపేతం చేయాలనే ఉద్దేశంతోనే ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టామని, రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో మెజారిటీ అక్రిడిటేషన్ సభ్యులుగా టి యు డబ్ల్యూ జే ఐజేయు యూనియన్ వారే ఉన్నారన్నారు.అర్హులైన జర్నలిస్టులు అందరికీ అక్రిడిటేషన్ అందే విధంగా కృషి చేస్తామని జిల్లావ్యాప్తంగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరుతూ త్వరలో జిల్లా మంత్రులు, అధికారులను కలుస్తా మని చెప్పారు. అక్రిడిటేషన్ విషయంలో కొన్ని యూనియన్లు జర్నలిస్టులను గందరగోళ పరిచే విధంగా ప్రవర్తించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం లో జర్నలిస్ట్ సంఘం నాయకులు బంటు కృష్ణ, గుడుపూరి రామకృష్ణ తో పాటు వివిధ మండలాలకు చెందిన నాయకులు ఉన్నారు.

## పెట్రోల్ ధరల పెంపుతో సామాన్యులపై మోయలేని భారం.

సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు

సూర్యాపేట మే 16 మనసాక్షి



కేంద్రం లో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పెట్రోల్, డీజిల్, సి ఎన్ జి గ్యాస్ ధరలు పెంచి పేదల నడ్డి విరిచిందని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం జిల్లా కేంద్రంలో వాణిజ్య భవన్ సెంటర్లో ఆటోలను తాళ్లతో లాగుతూ వినూత్న నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ఇప్పటికే నిత్యవసర వస్తువుల ధరలతో ఇబ్బంది పడుతున్న సామాన్యులు తాజాగా పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదలతో పేద మధ్య తరగతి ప్రజలపై మరింత భారం పెరిగింది అన్నారు. కేంద్ర ప్రభుత్వం ధరలను పెంచబోమని అబద్ధాలు ప్రచారం చేస్తూ ప్రజల నమ్మిస్తూ ఎన్నికలు ముగిసిన వెంటనే ధరలను పెంచుతూ మోసం చేస్తున్నారని విమర్శించారు. అంతర్జాతీయంగా క్రూడ్ ఆయిల్ ధరలు పెరగడంతో ఇక్కడ కూడా పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెంచుతున్నామని మాట్లాడుతున్న బిజెపి ప్రభుత్వం అంతర్జాతీయంగా క్రూడ్ ఆయిల్ తగ్గినప్పుడు ఎందుకు ఇక్కడ ధరలు తగ్గించలేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని మోడీ సర్కార్ కార్పొరేట్ వర్గాలకు ఊడిగం చేస్తూ పేదల సంక్షేమాన్ని విస్మరిస్తుందని అన్నారు. గడిచిన 12 ఏళు ్లగా ఆదాని, అంబానీ లాంటి కార్పొరేట్ శక్తుల కనుసన్నల్లో పాలకులు ముందుకు సాగుతున్నారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక చర్యలను ప్రతి ఒక్కరూ నిరసించాలని పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను వెంటనే తగ్గించని ఎడల ప్రజా ఆగ్రహాన్ని గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, మాజీ కౌన్సిలర్ అనంతుల మల్లేశ్వరి, ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు దంతాల రాంబాబు, గీత పనివారాల సంఘం జిల్లా అధ్యక్షులు రేగటి లింగయ్య, పట్టణ కార్యవర్గ సభ్యులు చామల అశోక్ కుమార్, దీకొండ శ్రీనివాస్, పట్టణ మైనార్టీ నాయకులు ఎండి పాషా, ఏఐవైఎఫ్ గౌరవ పట్టణ అధ్యక్షులు కుక్కడప్పు శౌరి, పట్టణ కార్యదర్శి ఎడెల్లి శ్రీకాంత్, పూన్నం రమేష్ , అయితే గాని కామేష్, గురు స్వామి, మహిళా సంఘం నియోజకవర్గ నాయకురాలు పొదిల వెంకటమ్మ, దంతాల పద్మ రేఖ, దేశ గాని హేమలత, సివిల్ సప్లై హమాలీ నాయకుడు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## జన గణనకు ప్రజలు సహకరించాలి.

సూర్యాపేట మే 16 మనసాక్షి



సూర్యాపేట పట్టణంలో జరిగే జనగణన కార్యక్రమానికి వచ్చే ఎన్యుమరేటర్లకు ప్రతి ఒక్కరు సహకరించి తమ వివరాలు తెలపాలని సెన్సెస్ చార్జ్ ఆఫీసర్ మున్సిపల్ కమిషనర్ సిహెచ్ హనుమంత రెడ్డి తెలిపారు. పట్టణములో సర్వే జరుగుతున్న తీరును పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు.ఎన్యురేటర్లకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత తొలిసారి జరుగుతున్న జనగణన అని తెలిపారు సూర్యాపేట పట్టణంలో జన గణనకు సుమారు 267 మంది ఎనిమరేటర్లు 43 మంది సూపర్వైజర్లు పట్టణంలో పనిచేస్తున్నారని వీరందరూ 48 వార్డులో విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. జనగణనలో తొలక భవనాలు కుటుంబాలు ఆస్తుల వివరాలు సేకరిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీలింగ్ అసిస్టెంట్ గోపారపు రాజు సూపర్వైజర్లు సుధీర్ రెడ్డి శ్రీనివాసు ఎన్ని మరేటర్ దేవి రెడ్డి ఉమా తదితరులు పాల్గొన్నారు.

## రామసముద్రం మండలంలో ప్రశాంతతే లక్ష్యం.

**శాంతి భద్రతల పరిరక్షణ, నేరాలు అదుపు..**

**జూద గృహాలు, కోడి పందాలపై ప్రత్యేక నిఘా..**

**రామసముద్రం ఎస్సై హృషి కేశవరెడ్డి స్పష్టం..**

**ఎస్సైగా విధుల్లో చేరినప్పటి నుండి మండలంలో విస్తృత పర్యటన.**

**రైతులు, ప్రజలు, మహిళలకు అవగాహన కార్యక్రమాలు.**



రామసముద్రం మే 16 మనసాక్షి

అన్నమయ్య జిల్లా కర్ణాటక సరిహద్దులో ఉన్న రామసముద్రం మండలంలో ప్రశాంతతను నెలకొల్పడమే తన లక్ష్యమని ఎస్సై హృషి కేశవరెడ్డి స్పష్టం చేశారు. హృషి కేశవరెడ్డి రామసముద్రం ఎస్సైగా విధుల్లో చేరినప్పటి నుండి మండలంలోని అనేక గ్రామాల్లో పర్యటిస్తూ నేరాల అదుపు కోసం ప్రయత్నిస్తున్నారు. ఎక్కడ రాజకీయ గొడవలు జరగకుండా అవగాహన ఇస్తున్నారు. ముఖ్యంగా కర్ణాటకకు అతి సమీపంలో ఈ మండలం ఉండడంతో ప్రత్యేకంగా నిఘా ఉంచుతున్నారు. రెండు రాష్ట్రాల నుండి వెళ్లే వాహనాలు, లారీలను ఎప్పుడు కప్పుడు తనిఖీలు నిర్వహిస్తున్నారు. కర్ణాటక నుండి అక్రమంగా మద్యం రానీయకుండా సరిహద్దు ప్రాంతాల్లో విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఇసుక, మట్టి అక్రమ రవాణాపై ఉక్కు పాదం మోపుతున్నారు. అంతేకాకుండా పేకాట, కోడి పందాల పైన డేగ కన్ను పెట్టారు. రామసముద్రం మండలంలో కొండలు, గుట్టలు, అడవులు ఎక్కువగా ఉండటంతో జూదం, కోడి పందాలు ఎక్కువగా జరిగే అవకాశం ఉంది. వీటిని నియంత్రించేలా తన సిబ్బందితో ప్రత్యేకమైన చర్యలు తీసుకుంటున్నారు. శాంతి భద్రతల పరిరక్షణ కోసం, నేరాలను అదుపు చేసేలా పలు చర్యలు తీసుకుంటున్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ నియంత్రణపై ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఎస్ఐగా అతి తక్కువ సమయంలోనే తన మార్కును చూపిస్తున్నారు. మండల ప్రజలు, రైతులు, మహిళలకు పలు విషయాలపై అవగాహన ఇస్తున్నారు. గ్రామాల్లో పర్యటిస్తూ భూ తగాదాలు, రాజకీయ గొడవలు, వివాహేతర సంబంధాల పైన అవేర్నెస్ కార్యక్రమాలు చేపడుతున్నారు. త్వరలోనే స్థానిక సంస్థలు ఎన్నికలు జరిగే అవకాశం ఉండడంతో గ్రామాల్లో రాజకీయ వేడి నెలకొనే అవకాశం ఉంది. ఈ విషయంలో కూడా మండలంలో ఉన్న ప్రముఖ రాజకీయ నాయకులతో ప్రశాంత వాతావరణం నెలకొల్పేలా కృషి చేస్తున్నారు.అతి తక్కువ సమయంలోనే ప్రజల నుండి ఎస్సై హృషి కేశవరెడ్డి మన్ననలు పొందుతున్నారు.

ఎస్సై హృషి కేశవరెడ్డి నేపద్య జీవితం ఇది.

నంద్యాల జిల్లా, గోస్పాడు మండలం, యం. చింతకుంట్ల గ్రామంలో రైతు కుటుంబంలో హృషి కేశవరెడ్డి జన్మించారు. చిన్నతనం నుండి చదువులో బాగా రాణిస్తున్నడంతో తల్లిదండ్రులు సుధా, జయసింహారెడ్డి బాగా చదివించారు. కర్నూల్లోని కేవీ. సుబ్బారెడ్డి కళాశాలలో బీటెక్ పూర్తి చేశారు. 2020లో ఎస్సై ఉద్యోగంలో చేరారు. కడప, పులివెందల, కమలాపురంలో ఎస్ఐగా గతంలో విధులు నిర్వహించారు. ప్రస్తుతం రామసముద్రం ఎస్సైగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

## బండి సాయి భగీరథను అరెస్టు చేయాలి

తుంగతుర్తి మన. సాక్షి మే 16.



తుంగతుర్తి మండల పరిధిలోని సిపిఐ ఎంఎల్ పార్టీ కార్యాలయంలో మైనరు బాలికకు మత్తు పదార్థాలు ఇచ్చి, అత్యాచారం చేసిన బండి సాయి భగీరథను పోక్సో చట్టం కింద అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ప్రగతిశీల మహిళా సంఘం( పి ఓ డబ్ల్యు ) జిల్లా కమిటీ సభ్యురాలు పేర్ల మల్లమ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈరోజు మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ, బండి సాయి రథ్ అనే వ్యక్తి తన అంగ బలం అర్థ బలం ఉపయోగించి సామాన్య బాలికల జీవితాలతో ఆటలాడుకుంటున్నారని ఆమె ఆవేదన చెందారు. అభం శుభం తెలియని అమ్మాయిలను ట్రాప్ లో పడవేసి, మత్తు పదార్థాలు సేవింపజేసి ఆపై లైంగిక దోపిడీకి పాల్పడుతున్నాడని ఆమె ఆరోపించారు. ఈ కార్యక్రమాల్లో అతడికి రాజకీయ అండదండలు మెండుగా ఉండటంతో అతని అరాచకాలకు హద్దు లేకుండా పోయిందని ఆమె ఆవేదన చెందారు. అత్యాచారానికి గురికాబడిన బాలిక తల్లిదండ్రులు పోలీస్ స్టేషన్లో కేసులు పెడితే, తన రాజకీయ పలుకుబడిని ఉపయోగించి కేసును తాత్సారం చేస్తూ, నీరు కార్చే ప్రయత్నాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం ఇందుకు బలం చేకూరుస్తుందని ఆమె అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి బండి భగీరథను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. అత్యాచార బాధితురాలు మైనర్ బాలికకు న్యాయం జరిగేంతవరకు తమ సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వ కార్యాలయాల ముందు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆమె ప్రభుత్వాన్ని హెచ్చరించినారు.

ఈ కార్యక్రమంలో జటంగి సునీత, ఉప్పుల లక్ష్మమ్మ, జటంగి మల్లమ్మ, కళ్యాణి, గణిత,మమత, స్వర్ణలత, ఎల్లమ్మ, రాములమ్మ, ముత్తమ్మ, దూబని జానమ్మ తదితరులు పాల్గొన్నారు

# కృత్రిమ మేధస్సు ఆధునిక సాంకేతిక రంగంలో గొప్ప విప్లవం..!

**మిర్యాలగూడ, మే 16, మన సాక్షి:**




కృత్రిమ మేధస్సు ఆధునిక సాంకేతిక రంగంలో కీలక పాత్ర పోషిస్తోందని, దీని ద్వారా క్లిష్టమైన విషయాలను సులభంగా అర్థం చేసుకోవచ్చని, అవసరమైన సమాచారాన్ని వేగంగా సేకరించి, పరిశోధన పనిని సులభతరం చేస్తుందని కె. ఎన్. ఎం. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ మల్లిరెడ్డి భీమార్జున రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా కె. ఎన్. ఎం. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యా వారోత్సవాల 6వ రోజు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులకు కృత్రిమ మేధస్సు పై "ఐబిఎమ్" వారి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం అంతర్జాలంలో (వర్చువల్ సమావేశం) నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ ప్రాజెక్ట్ ఆలోచనలు, నివేదికల రూపకల్పన, ప్రెజెంటేషన్ తయారీలో కృత్రిమ మేధస్సు ఉపయోగపడుతుందని, విద్య, వైద్యం, వ్యవసాయం, బ్యాంకింగ్, పరిశ్రమలు వంటి అనేక రంగాలలో దీని వినియోగం వేగంగా పెరుగుతోందని వివరించారు. అలాగే కృత్రిమ మేధస్సు వినియోగంలో నైతిక విలువలు పాటించడం, సమాచార భద్రతపై అవగాహన కలిగి ఉండడం అవసరమని ఆయన సూచించారు. ముఖ్యంగా విద్యార్థులు ఈ సాధనాలను ఉపయోగించి అధ్యయనంలో, పరిశోధనలో,నైపుణ్యాభివృద్ధిలో ప్రయోజనం పొందవచ్చని ఐబిఎమ్ ఉద్యోగిని గౌతమి తెలియజేసారు. చదువు, ప్రణాళికలు రూపొందించడం, పనులను గుర్తు చేయడం ద్వారా సమయాన్ని సమర్థంగా వినియోగించుకోవచ్చని, కోడింగ్, డిజైన్, డేటా విశ్లేషణ వంటి కొత్త నైపుణ్యాలను నేర్చుకోవడంలో ఈటూల్స్ సహాయపడతాయని, రిజ్యూమ్ తయారీ, ఇంటర్వ్యూ ప్రశ్నల సాధన, కమ్యూనికేషన్ నైపుణ్యాల అభివృద్ధికి ఉపయోగపడుతుందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# డీజిల్. పెట్రోల్ పై పెంచిన ధరలు తగ్గించాలి.

**ఆటో ను తాడు తో లాగి నిరసన తెలియ చేసినబి.ఆర్ఎస్ .బి.ఆర్.ఎస్ పార్టీ మండల అధ్యక్షుడుతాటికొండ సీతయ్య.**



**.తుంగతుర్తి మన సాక్షి మే 16.**

తుంగతుర్తిమండల పరిధిలోని బి.ఆర్.ఎస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య మాట్లాడుతూకేంద్ర బీజేపీ ప్రభుత్వం డీజిల్ పెట్రోల్ పై లీటరుకు 3తీం పెంచి సామాన్యుల పై పెను భారం మోపి0దని అన్నారు.. తుంగతుర్తి లో దీ=ూ శ్రేణుల తో కలిసి నిరసన తెలియ చేస్తూ రాస్తారోకో చేశారు. ఆటో ను తాడు తో లాగి నిరసన తెలియ చేశారు.. పెట్రోల్ డీజిల్ పై లీటరు కు 3తీం పెంచడం వలన నిత్యావసర వస్తువులపై అధిక ధరలు పెరిగి జీవనం కృంగి పోయే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు.. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్. మండల నాయకులు మల్యాల రాములు. సోమేష్. గోపగాని శ్రీనివాస్. గుండగానీ లక్ష్మయ్య. మల్లేష్. సింహాద్రి. సర్పంచ్ రమేష్.. మహేష్.. కదారి దాసు. ఉప్పల వీరయ్య. యాకూబ్.. రవి., వీరోజీఉప్పల నాగమల్లు నాయక్. యాకూబ్. తదితరులు పాల్గొన్నారు

# మిర్యాలగూడలో ట్రాఫిక్ నియంత్రణే ధ్యేయం





క్షేత్రస్థాయిలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి స్పెషల్ డ్రైవ్

**మిర్యాలగూడ, మే 16 మన సాక్షి :**

పట్టణ అభివృద్ధి, ప్రజల సౌకర్యార్థం ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం కనుగొనడమే లక్ష్యంగా మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి రంగంలోకి దిగారు. మున్సిపల్, పోలీస్ శాఖల ఉన్నతాధికారులతో కలిసి ఆయన పట్టణంలోని ప్రధాన రహదారులపై స్వయంగా పర్యటించి, ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు.?రహదారుల విస్తరణ, పార్కింగ్ సమస్యలు, ట్రాఫిక్ మళ్లింపులపై అధికారులకు క్షేత్రస్థాయిలోనే పలు కీలక సూచనలు చేశారు.పర్యటనలో భాగంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పట్టణంలోని స్థానిక వ్యాపారస్తులు, దుకాణదారులతో మాట్లాడి ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. రహదారులకు ఇరువైపులా, ఫుట్‌పాత్‌లపై కస్టమర్ల వాహనాలు నిలపకుండా చూడాల్సిన బాధ్యత వ్యాపారస్తులదేనని స్పష్టం చేశారు. వాహనదారులు తమ వాహనాలను కేటాయించిన పార్కింగ్ ప్రదేశాలలోనే ఉంచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా రోడ్లపై ఇష్టానుసారంగా వాహనాలు పార్కింగ్ చేస్తే ఎంతటి వారైనా సరే ఉపేక్షించేది లేదని, చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.సాగర్ రోడ్డులో నూతనంగా నిర్మిస్తున్న సెంట్రల్ డివైడర్ల పనులను ఎమ్మెల్యే దగ్గరుండి పరిశీలించారు. పనులు నాణ్యతతో, వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. వాహనదారుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, ప్రజల సౌకర్యార్థం రహదారిపై అత్యంత అవసరమైన ప్రాంతాలలో శాస్త్రీయంగా యూటర్న్లు ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా ఆయన ప్రకటించారు.?ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. పట్టణాన్ని అందంగా, ట్రాఫిక్ రహితంగా తీర్చిదిద్దేందుకు ప్రజలు, వ్యాపార సముదాయాల నిర్వాహకులు పూర్తి స్థాయిలో సహకరించాలని పిలుపునిచ్చారు.ఈ డ్రైవ్‌లో ఎమ్మెల్యే వెంట మున్సిపల్ చైర్మన్ సుధా బాలు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, డీఎస్పీ రాజశేఖర్ రాజు, స్థానిక సీఐ, ఎస్సైలు, మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు, పోలీస్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన తాశీల్దార్



**బషీరాబాద్ మే 16 మన సాక్షి**

బషీరాబాద్ మండలంలోని కాశీంపూర్ ఐకెపి వద్ద కొనుగోలు కేంద్రాన్ని శనివారం తహసిల్దార్ సాహిదా బేగం సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేయాలని అధికారులను సూచించారు రైతులకు అవసరమైన గోని సంచులను తూకమైన వెంటనే ధాన్యాన్ని రవాణా సౌకర్యాలు అయ్యేటట్లు చూడాలని సూచించారు. తూకాలలో ఎలాంటి మోసాలు జరగకుండా చూడాలని రైతులు దలార్లను నమ్మి మోసపోవద్దని సూచించారు. తూకం పూర్తయిన వెంటనే లారీలను ఏర్పాటు చేసి ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలని అక్కడున్న ఐకేపీ సిబ్బందికి ఆదేశించారు. ధాన్యం తూకం అయిన వెంటనే రైతుల ఖాతాలో డబ్బులు వచ్చేటట్లు చూడాలని అక్కడున్న అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఐకెపి గ్రామ సంఘం అధ్యక్షురాలు మంగమ్మ, కార్యదర్శి అరుణమ్మ, పద్మ, సునీతమ్మ, వివిధ గ్రామాల నుంచి వచ్చిన రైతులు తదితరులు పాల్గొన్నారు.



# అగ్రతారల మూవీకి త్రిష దూరం


వరుస సినిమాలతో సందడి చేస్తున్నారు నటి త్రిష. ఇప్పుడు ఆమెకు సంబంధించిన ఓ వార్త సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అగ్ర కథానాయకులు కమల్ హసన్ - రజనీకాంత్ కలిసి నటిస్తోన్న చిత్రంలో ఆమెను ఎంపిక చేసినట్లు గతంలో వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వంలో రానున్న ఈ చిత్రం కోసం ఆమె భారీగా పారితోషికం తీసుకోనున్నట్లు కూడా ఎన్నో వార్తలు చక్కర్లు కొట్టాయి. అయితే, తమిళనాడు ఎన్నికల ఫలితాల అనంతరం త్రిష సినిమాల ఎంపికల్లోనూ ఎన్నో విషయాలు ఆలోచించి నిర్ణయాలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. అందులోభాగంగానే ఈ సినిమా కోసం ఏకంగా రూ.12 కోట్లు ఆఫర్ చేసినప్పటికీ ఇందులో నటించేందుకు ఆమె సుముఖత చూపించడం లేదని ఆంగ్ల మీడియాలో కథనాలు వస్తున్నాయి. కమల్ హాసన్ - రజనీకాంత్ 46 ఏళ్ల తర్వాత కలిసి నటిస్తుండడంతో ఈ ప్రాజెక్ట్‌పై అందరిలో ఆసక్తి నెలకొంది. వీరి స్థాయికి తగినట్లే అగ్రకథానాయికను ఎంపిక చేయాలని టీమ్ త్రిషను తీసుకోనుందని గతంలో వార్తలు వచ్చాయి. భారీ పారితోషికం ఆఫర్ చేసినప్పటికీ ఆమె దీన్ని రిజెక్ట్ చేయడం వెనక బలమైన కారణం ఉందని టాక్. ఈ సినిమాను ఉదయనిధి స్టాలిన్‌కు చెందిన రెడ్‌జెయింట్ నిర్మాణసంస్థ తెరకెక్కించడంతో ఆమె తిరస్కరించినట్లు ఆంగ్ల మీడియా పేర్కొంది. అసలు త్రిష ఈ ప్రాజెక్ట్‌లో నటిస్తున్నారా లేదా అనే దానిపై అధికారిక ప్రకటన కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు. ఇక తాజాగా 'వీరభద్రుడు'లో లాయర్ ప్రీతిగా మెప్పించారు త్రిష. ప్రస్తుతం చిరంజీవికి జోడీగా 'విశ్వంభర'లో నటిస్తున్నారు. వశిష్ఠ దర్శకత్వంలో సోషియో ఫాంటసీ ఫిల్మ్‌గా రూపొందుతోంది.

# అనుపమ మరీచిక ట్రైలర్ విడుదల

టాలీవుడ్ యంగ్ హీరో విరాజ్ అశ్విన్, స్టార్ హీరోయిన్లు రెజీనా కాసాండ్రా, అనుపమ పరమేశ్వరన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'మరీచిక'. సతీష్ కాసెట్టి ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా చిలకా ప్రోడక్షన్ బ్యానర్‌పై రాజీవ్ చిలకా, మేఘన చిలకా ఈ సినిమాను నిర్మిస్తున్నారు. సస్పెన్స్, లవ్ అండ్ ఎమోషనల్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ సినిమా అధికారిక ట్రైలర్‌ను చిత్ర యూనిట్ తాజాగా విడుదల చేసింది. ఈ సినిమా ట్రైలర్ చూస్తుంటే.. సస్పెన్స్ థ్రిల్లర్‌గా ఈ సినిమా రాబోతున్నట్లు తెలుస్తుంది. ఈ చిత్రానికి 'మ్యూజికల్ మాస్ట్రో ఇళయరాజా సంగీతం అందించడం విశేషం. ఆయన అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ట్రైలర్‌కు ప్రధాన ఆకర్షణగా నిలిచింది.

# పెద్ది ట్రైలర్..జస్ట్ వావ్ అంటూ చిరు లీక్స్

ముందే ట్రైలర్ చూసి ..బృందాన్ని ప్రశంసించిన చిరంజీవి



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, ఉప్పెన ఫేమ్ బుచ్చిబాబు సన కాంబినేషన్‌లో ఎంతో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న చిత్రం 'పెద్ది'పై అభిమానుల్లో భారీగా అంచనాలు ఉన్నాయి. ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు ఉన్నాయి. ఈ చిత్రం మే 18న విడుదల కాబోతున్న ట్రైలర్‌ను మెగాస్టార్ చిరంజీవి ముందే వీక్షించారు. ట్రైలర్ చూసిన అనంతరం ఆయన సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ, చిత్ర యూనిట్‌పై ప్రశంసల జల్లు కురిపించారు. ట్రైలర్ గురించి చిరంజీవి ట్వీట్ చేస్తూ.. ఇప్పుడే పెద్ది ట్రైలర్ చూశాను, జస్ట్ వావ్ అంతే! 3 నిమిషాల పాటు సాగిన ఈ ట్రైలర్ ప్యూర్ పవర్ ప్యాక్డ్‌గా ఉంది. చరణ్, బుచ్చిబాబు, రెహమాన్.. ఇలా ఒక్కొక్కరు తమ బెస్ట్ అవుట్‌పుట్ ఇచ్చారు. అందరూ కలిసి బాక్సాఫీస్‌ను రఫ్ఫాడించేశారు. ఈ సినిమా గురించి మనం ఎంత ఊహించుకున్నా, ఈ ట్రైలర్ దాన్ని మించి ఉంటుంది. ఇందులో ఎమోషన్, ఎలివేషన్, మ్యాడ్నెస్ అన్నీ నెక్స్ట్ లెవెల్‌లో ఉన్నాయి అని చిరు కొనియాడారు. ఎప్పటికప్పుడు తన సినిమాలకు లేదా చరణ్ సినిమాలకు సంబంధించిన ఆసక్తికర విషయాలను లీక్ చేస్తూ అభిమానులను అలరించే చిరంజీవి, ఈసారి కూడా తన అలవాటును రిపీట్ చేశారు.

# పెద్ది షూటింగ్‌లో ఉండలేకపోయిన చిరంజీవి

ఆసక్తికర విషయాలు పంచుకున్న బుచ్చిబాబు సానా



'పెద్ది' సినిమా కోసం రామ్‌చరణ్ ఎంతో కష్టపడ్డారని దర్శకుడు బుచ్చిబాబు చెప్పారు. ఆయన దర్శకత్వంలో చరణ్ హీరోగా తెరకెక్కిన సినిమా 'పెద్ది'. జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో దర్శకుడు కొన్ని ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. రామ్ చరణ్‌కు కథ చెప్పగానే ఓకే అన్నారు. ఆ తర్వాత ఒకసారి ఇంటికి వెళ్లినప్పుడు చిరంజీవి తనకు కూడా కథ చెప్పమని అడిగారు. ఆయనకు కథ చెప్పడం గొప్ప అనుభవం. చాలా ఆసక్తిగా వింటారు. పాత్రల్లో లీనమైపోతారు. 'పెద్ది' సెట్స్‌కు కూడా వచ్చారు. చరణ్ పడుతున్న కష్టాన్ని చూసి గంటన్నర కంటే ఎక్కువసేపు ఉండలేకపోయారు. ఆయన వచ్చినప్పుడు కుస్తీ పోటీ సీన్ షూటింగ్ జరుగుతోంది. ఎండలో అలా రామ్‌చరణ్ కష్టపడడం చూడలేక అక్కడినుంచి వెళ్లిపోయారు. 'తండ్రి ఎంత కష్టమైనా పడతాడు కానీ, కొడుకు కష్టాన్ని మాత్రం చూడలేడు కదా..' అనిపించింది. మనం ఎంత కష్టపడితే దానికి తగిన ఫలితం వస్తుంది అని చిరంజీవి చెప్పారు. మీ శ్రమకు తగిన ఫలితాన్ని ఆడియన్స్ ఇస్తారని ప్రోత్సహించారు' అని తెలిపారు. పెద్ది'లో పాటలు కూడా హైలైట్‌గా నిలుస్తాయి. ఏఆర్ రెహమాన్‌తో వర్క్ చేయడం గొప్ప అనుభూతి. ఆయన ఎవరికీ తన నంబర్ ఇవ్వరట. నేను కలిసి కథ చెప్పిన మొదటిసారే నంబర్ ఇచ్చారు. అప్పటి నుంచి ఎప్పుడు కావాలంటే అప్పుడు అందుబాటులోనే ఉన్నారు. ఇందులో స్పెషల్ సాంగ్ అదిరిపోతుంది.

Edited, Printed, Published and Owned by MALLE NAGI REDDY Printed at LAXMI PUBLICATIONS H.No. 28-891/9, Journalist Colony, Chinthapally X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana.and Published at H.No.. 28 - 891/9, Chinthapally Bypass X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana."Editor: MALLE NAGI REDDY. RNI NO. TELTEL/2022/83470. Cell: 9666924232. gmail Id: manasakshi.in@gmail.com.